ఈనాడు
అమరావతి
గుంటూరు
ఆదివారం అక్టోబరు 6, 2024 13



కోలాట నృత్యం





అన్న ప్రసాదిని.. అభయ ప్రదాయని..

అన్నపూర్ణాదేవి దర్శనానికి.. పోటెత్తిన భక్తజనం
మూడు రోజుల్లో రెండు లక్షల మందికి పైగా రాక
నిత్యం కనులపండువగా నగరోత్సవం, నదీహారతి

– ఈనాడు, డిజిటల్ అమరావతి

విజయవాడ దుర్గగుడిలో దసరా ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు శనివారం అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చింది. భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అన్నపూర్ణాదేవిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి రద్దీ కొనసాగింది. రాత్రి 11 గంటల వరకూ సుమారు 80 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో ఇప్పటివరకూ మూడు రోజుల్లో రెండు లక్షల మందికి పైగా భక్తులు దుర్గగుడికి తరలివచ్చారు. నిత్యం సాయంత్రం వేళ మహానివేదన, పంచహారతులు, చతుర్వేద స్వస్తి నిర్వహిస్తున్నారు. ఇందుకు రోజూ సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల వరకూ దర్శనాలను ఆపుతున్నారు. అందుకే సాయంత్రం నుంచి క్యూలైన్లలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటోంది. నేడు ఆదివారం కావడంతో దుర్గగుడికి భారీగా భక్తులు తరలిరానున్నారు. రోజు సాయంత్రం దుర్గాఘాట్‌లో నిర్వహిస్తున్న నదీ హారతి, కనకదుర్గానగర్ నుంచి ఆరంభమవుతున్న నగరోత్సవం కనులపండువలా సాగుతున్నాయి.

దుర్గమ్మకు కానుకల వెల్లువ..

దుర్గమ్మకు ఏటా దసరాలో భక్తులు సమర్పించే కానుకలు, హుండీ ఆదాయంతో పాటు పూజలు, దర్శనాలు, ప్రసాదాల విక్రయాల ద్వారా మొత్తం. రూ.15 కోట్ల వరకూ ఉంటుంది. ఈ ఏడాది అదనంగా అమ్మవారికి విలువైన ఆభరణాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఓ అజ్ఞాత భక్తుడు ఉత్సవాల ప్రారంభం రోజున రూ.2.50 కోట్ల విలువైన వజ్రాలు పొదిగిన కిరీటాన్ని బహుమతిగా అందజేశారు. తాజాగా మరో భక్తుడు అమ్మవారికి రూ.18లక్షల విలువైన బంగారు మంగళసూత్రాలను అందజేశారు. మరో భక్తురాలు భారీ వెండి నెమలిని అమ్మవారికి శనివారం అందజేశారు.

నేడు శ్రీలలితా త్రిపురసుందరీ దేవి దర్శనం.. దసరా ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ఆదివారం లలితా త్రిపుర సుందరీదేవిగా దుర్గమ్మ దర్శనం ఇవ్వబోతోంది.

దర్శన సమయాలు: వేకువన 4 నుంచి రాత్రి 11 గంటల వరకు.

ఐదేళ్ల పాపాల ఫలితం.. సాగునీటి కష్టం


ఆకురాజుపల్లి కాలువలో పిచ్చిమొక్కలు

నిర్వహణ లేక దెబ్బతిన్న సాగర్ కుడికాలువ
శివారు ఆయకట్టు విలవిల

ఈనాడు – అమరావతి

నాగార్జునసాగర్ కుడికాలువను గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లపాటు పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కనీస నిర్వహణ, మరమ్మతులకు నిధులివ్వలేదు. ఈ కారణంగా దీని చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సాగర్ జలాశయంలో పుష్కలంగా నీరుంది. కాలువల సామర్థ్యం మేరకు విడుదల చేస్తున్నా.. పిచ్చిమొక్కల కారణంగా ప్రవాహం ముందుకు కదలని పరిస్థితి. గట్లపైనా చిట్టడవిలా పెరిగిపోవడంతో రైతుల రాకపోకలకూ ఇబ్బంది ఎదురవుతోంది. గతేడాది సాగర్ కాలువల కింద పంటలకు నీరు విడుదల చేయకపోవడంతో అవి మరింత అధ్వానంగా తయారయ్యాయి. వైకాపా ఐదేళ్ల నిర్లక్ష్యం రైతులపాలిట శాపంగా మారింది. తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన సమయానికి వర్షాలు మొదలయ్యాయి. కాలువల మరమ్మతులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపేసరికి జులై దాటిపోయింది. కృష్ణా జలాశయాలు నిండు కుండల్లా ఉన్న నేపథ్యంలో కాలువలకు నీరు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో పనులు చేపట్టడానికి అడ్డంకులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలకు ఆమోదం లభించి, నిధులు రావడానికి సమయం పడుతున్నందున రైతులే కమిటీలుగా ఏర్పడి పనులు చేయడానికి సిద్ధమయ్యారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో సాగర్ కుడికాలువ కింద ప్రధాన కాలువ, బ్రాంచ్ కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, డబ్ల్యూఏలు కలిపి 3253.953 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్నాయి.

విభాగం	దూరం (కి.మీ.ల్లో)
ప్రధానకాలువ	137.443
బ్రాంచ్‌కాలువలు	173.370
డిస్ట్రిబ్యూటరీలు	891.658
డబ్ల్యూఏలు	2,051.482
మొత్తం	3253.953

306 పనులు రూ.26 కోట్లు

సాగర్ కుడికాలువ పరిధిలోని గుంటూరు ఉమ్మడి జిల్లాలో మరమ్మతులకు 306 పనులతో రూ. 26 కోట్లతో జలవనరులశాఖ ప్రతిపాదనలు పంపింది. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే పనులు చేపట్టనున్నారు. మరోవైపు ఇప్పటికే పంటల సాగు మొదలైనందున నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించడానికి కొంతమంది రైతులు జేసీబీలతో అత్యవసర పనులు చేయిస్తున్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు సొంత జేసీబీతో నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగిస్తున్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రైతులతో సమావేశమై ఆయా కాలువల పరిధిలో కమిటీలు వేసి వాటి ఆధ్వర్యంలో జేసీబీతో బాగు చేయించాలని నిర్ణయం చేశారు. ఖరీఫ్ పంటలకు సకాలంలో సాగునీరందేలా చర్యలు తీసుకున్నారు.

కుడికాలువకు 10,675 క్యూసెక్కులు

సాగర్ కుడికాలువ కింద నీటి అవసరాలు పెరగడంతో 10,675 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. దీని హెడ్ రెగ్యులేటర్ నుంచి 3,757 క్యూసెక్కులు, విద్యుత్తు ఉత్పత్తి ద్వారా 6,918 క్యూసెక్కులు వదులుతున్నారు. బ్రాంచి కాలువలకు విడుదల చేస్తున్నా.. మేజర్, మైనర్ కాలువలు దారుణంగా ఉండడంతో చివరి భూములకు నీరందడం లేదు. జలవనరులశాఖలో ఇంజినీర్లు బదిలీ కావడంతో సాగునీటిపై పర్యవేక్షణ కొరవడింది. కొత్త అధికారులు ఇంకా క్షేత్రస్థాయికి వెళ్లలేదు. లస్కర్లు, వర్క్-ఇన్‌స్పెక్టర్ల పోస్టులు అత్యధికం ఖాళీగా ఉండడంతో నీటి విడుదలపై పర్యవేక్షణ లోపించింది. మరోవైపు మండిపోతున్న ఎండల కారణంగా సాగునీటి అవసరాలు బాగా పెరిగాయి.


కుడి కాలువ గట్ల వెంబడి పెరిగిన చెట్లు

విజయపాల్‌ను పట్టుకోలేకపోయారు!

ఈనాడు, అమరావతి: విశ్రాంత పోలీసు అధికారి విజయపాల్‌ను పట్టుకోవడంలో గుంటూరు పోలీసులు విఫలమయ్యారు. సాధారణ కేసుల్లో పక్కడ్బందీగా వ్యవహరించే వీరు.. అత్యంత కీలకమైన కేసులో నిందితుడిని పట్టుకోవడంలో విఫలమయ్యారు. సంచలనం సృష్టించిన రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో కీలకమైన విజయపాల్ విశ్రాంత అధికారి కావడం, ఆయన విధుల్లో ఉన్నప్పుడు బాగా రాబట్టిన సమాచారంతో ఇతర పోలీసు ఉన్నతాధికారులను పిలిచి విచారించాల్సి ఉంటుందని భావించి, అరెస్టును తీవ్రంగా పరిగణించలేదన్న భావన వ్యక్తమవుతోంది. పోలీసులు తలచుకుంటే ఎప్పుడో పట్టుకునేవారని ఆ శాఖలోనే ఓ అభిప్రాయం వినబడుతోంది. తదుపరి విచారణ వరకు విజయపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దని శుక్రవారం సుప్రీం కోర్టు ఆదేశించింది.

పోలీసుల వైఫల్యమే కారణమా?

గత వైకాపా ప్రభుత్వ హయాంలో నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామకృష్ణరాజుపై రాజద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయడం, కస్టడీలో ఆయనపై హత్యాయత్నం చేశారంటూ ఆయన అప్పటి దర్యాప్తు అధికారి విజయపాల్ సహా అప్పటి సీఐడీ చీఫ్ పీవీ సునీల్ కుమార్, సీఎం జగన్, నిఘా విభాగం అధిపతి సీతారామాంజనేయులు; తప్పుడు వైద్య నివేదిక ఇచ్చిన నాటి జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ప్రభావతిపై జులై 11న కేసు పెట్టడం.. నిందితుల అరెస్టులో జాప్యం జరుగుతోందని ఆయన గతంలో ఓసారి ఎస్పీని కలవడం తెలిసిందే. విజయపాల్‌ను విచారించేందుకు పోలీసులు ఇంటికెళ్లి నోటీసులు అంటించారు. తనపై కేసు నమోదైందని తెలుసుకున్న ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చరవాణి వాడడం లేదు. ఆయన్ను పట్టుకునేందుకు ఐదారు బృందాలను ఏర్పాటు చేసి పలు జిల్లాలతోపాటు బెంగళూరు, చెన్నై, దిల్లీ తదితర ప్రాంతాల్లో గాలించినా ఉన్నతాధికారులు అప్పట్లో చెప్పారు. నెల రోజులకుపైగా గాలించినా చిక్కలేదని చెబుతున్నారు. సాధారణ కేసుల్లో నిందితులు దొరక్కపోతే పోలీసులు భిన్న మార్గాల్లో అన్వేషిస్తారు. వారి కుటుంబ సభ్యుల కదలికలపై కన్నేసి, ఒత్తిడి తీసుకొస్తారు. ఈ కేసులో కేవలం నోటీసులిచ్చి, గాలించామని చెప్పారు. పూర్తిస్థాయిలో గాలించి ఉంటే విజయపాల్ చేతికి చిక్కేవారన్న వాదన వినబడుతోంది. హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ కాగానే అరెస్టు చేసేలా నిఘా పెట్టామని చెప్పిన అధికారులు.. ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించి, తాత్కాలిక ఊరట పొందడంతో ఇప్పుడెవరూ నోరు మెదపడం లేదు.

బదిలీల బంతాట!

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే

పోస్టింగులు చూపకపోవటంతో పీఆర్ ఉద్యోగుల నైరాశ్యం

జిల్లా పంచాయతీరాజ్‌లో ఉద్యోగుల బదిలీలు ఓ క్రమ పద్ధతిలో జరగకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ ప్రక్రియ ముగిసి రెండు వారాలవుతున్నా.. నేటికీ కొలిక్కిరాని పరిస్థితి. ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకు బదిలీలు చేశారని ప్రచారం జరిగినా. . కొందరు ఉద్యోగుల విషయంలో అధికారి ఏకపక్షంగా వ్యవహరించినట్టు విమర్శలొస్తున్నాయి. ఎమ్మెల్యేల లేఖలను చూపించి.. తనకు అనుకూలమైనవారిని ముఖ్యస్థానాలకు పంపడం, జడ్పీ పాలకవర్గం అభ్యంతరం చెప్పినా పట్టించుకోలేదన్న భావన వ్యక్తమవుతోంది.

★ **జడ్పీ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్‌ను** గుంటూరుకు సమీపంలోని మండల పరిషత్తుకు బదిలీ చేశారు. అక్కడి ఉద్యోగిని అదే స్థానంలో కొనసాగించడంతో బదిలీ అయిన ఉద్యోగికి పోస్టింగ్ చూపలేదు. చివరకు మరో శాఖలో డిప్యుటేషన్‌పై వెళ్లాలని సూచించడంతో ఆయనకు మతిపోయినట్లయింది.

★ **జడ్పీకి చెందిన ఒక జూనియర్ అసిస్టెంట్‌కు** రెండున్నరేళ్ల సర్వీసు పూర్తవగా.. ఆయన్ను తెనాలికి పొరుగున ఉన్న మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు బదిలీ చేశారు. విధుల్లో చేరేందుకు అక్కడి ప్రధానోపాధ్యాయుడితో మాట్లాడగా. . ఓ ముఖ్య ప్రజాప్రతినిధి సూచన మేరకు ఇక్కడి ఉద్యోగినే కొనసాగిస్తున్నామని చెప్పడంతో ఆ జూనియర్ అసిస్టెంట్‌కు ఎటూ పాలుపోని పరిస్థితి ఏర్పడింది. జడ్పీ అధికారులను కలిసినా స్పందనే లేదు.

★ **తెనాలి మండలంలోని జడ్పీ పాఠశాలలోని రికార్డు అసిస్టెంట్‌ను** జడ్పీ కార్యాలయానికి బదిలీ చేస్తామన్న హామీతో ఓ ఉద్యోగికి రూ. వేలల్లో చెల్లించినట్టు ఆరోపణలొచ్చాయి. చివరకు తీరప్రాంతంలోని పాఠశాలకు పంపేయడంతో షాక్‌కు గురయ్యారు. ఇదేంటని ప్రశ్నించడంతో వట్టిచెరుకూరు మండలంలోని జడ్పీ పాఠశాలకు పంపుతామని సర్దిచెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధి మరో ఉద్యోగికి సిఫార్సు లేఖ ఇవ్వడంతో పరిస్థితి మొదటికొచ్చింది.

ఉత్తర్వులివ్వక పోవటంపై సందేహాలు?

జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా బదిలీల నోట్ ఫైల్‌పై సంతకం చేశాక అప్పటి జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో మోహన్‌రావు ఆ జాబితాలోని కొందరు ఉద్యోగులను వేర్వేరు చోట్లకు పంపుతూ ఉత్తర్వులిచ్చారు. దీనిపై ఛైర్‌పర్సన్ ఆయన్ను ప్రశ్నించినట్టు సమాచారం. అయినప్పటికీ ఆయన వెనక్కి తగ్గలేదు. మరికొందరు ఉద్యోగులకు బదిలీ ఉత్తర్వులు జారీ చేయకుండానే బదిలీపై నెల్లూరు వెళ్లిపోయారు. తాను బాధ్యతలు స్వీకరించక ముందే బదిలీలు జరిగినందున ఉద్యోగుల మార్పులు, చేర్పులపై సంతకాలు చేసేందుకు నూతన సీఈవో వి.జ్యోతిబసు సుముఖత చూపలేదు. ఓ ఎంపీడీవో, ఉద్యోగులు ఈ నెల 3న నెల్లూరు వెళ్లి మోహన్‌రావుతో సంతకాలు చేయించుకున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధం. ఆ ఉత్తర్వులతోనే కొంతమంది శనివారు విధుల్లో చేరడం గమనార్హం.


సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి మనోహర్, మాజీ మంత్రి రాజేంద్రప్రసాద్, కలెక్టర్ నాగలక్ష్మి, సబ్ కలెక్టర్ సంజన, ఛైర్‌పర్సన్ రాధిక.

తెనాలి సమస్యలు పరిష్కరిస్తాం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: నిధుల లభ్యత మేరకు ప్రాధాన్యతా క్రమంలో తెనాలి పట్టణ సమస్యలను పరిష్కరిస్తామని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. శనివారం ఆయన మున్సిపల్ కౌన్సిల్ హాలులో, ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల సమీక్షల్లో మాట్లాడారు. 'పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా విషయంలో అవసరాలేమిటో చెప్పండి.. వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్రచికిత్స, కంపోస్టుయార్డులో చెత్త తరలింపు పనులు ఎప్పట్లోగా పూర్తి చేస్తార'ని ఆయన ప్రశ్నించారు. తనకు అవకాశం ఇస్తే రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తను నెలన్నర రోజుల్లో తరలిస్తానని తెదేపా కౌన్సిలర్ అడుసుమిల్లి వెంకటేశ్వరరావు ముందుకొచ్చారు. వచ్చే నెలలో కౌన్సిలర్లు, అధికారులతో కలిసి పట్టణంలో ఆడిట్ చేపట్టి కృష్ణా జలాలను అందరికీ అందేలా కృషి చేద్దామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. కలెక్టరు నాగలక్ష్మి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, కమిషనర్ శేషన్న, సబ్‌కలెక్టర్ సంజన సింహ పాల్గొన్నారు.

> వైకాపా ప్రభుత్వ హయాంలో తెనాలిలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన పారిశుద్ధ్యం, రహదారులు, వీధి కుక్కల బెడద, తాగునీటి సరఫరా, కంపోస్టుయార్డు, రోడ్ల వెంబడి కొబ్బరి బొండాల వ్యర్థాల సమస్యలకు నిర్దిష్ట గడువులోగా చక్కని పరిష్కారాలు చూపాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం.
> –డాక్టర్ పెమ్మసాని

మద్యం దుకాణాలపై సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, వైద్యుల ఆసక్తి

ఈనాడు–అమరావతి



మద్యం దుకాణాలు ప్రైవేటుగా ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో వాటిని దక్కించుకోవడానికి పోటీ నెలకొంది. ఇప్పటి వరకు ఈ రంగంలో లేని కొత్త వ్యక్తులు దరఖాస్తులు చేస్తున్నారు. వారిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, వైద్యులు, ఆడిటర్లు, గుత్తేదారులు ఉన్నారు. స్వయంగా కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేసే విషయమై సందేహాలు నివృత్తి చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. ఒక్కో షాపునకు ప్రస్తుతం దాఖలవుతున్న దరఖాస్తులను పరిశీలిస్తే అంచనాలు మించి వస్తాయని చెబుతున్నారు. ప్రధానంగా గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి, పొన్నూరు తదితర పట్టణాల్లో సగటున ఒక్కో షాపునకు 10కి పైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని ఎక్సైజ్ వర్గాలు అంటున్నాయి. గతంలో ఎవరైతే మద్యం దుకాణాలు, రెస్టారెంట్లు నడిపారో వారే దరఖాస్తులు చేసుకుంటారని భావించిన అధికారులకు తాజా పరిణామంతో ఆశ్చర్యపోతున్నారు.

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎక్సైజ్ యంత్రాంగం సాధ్యమైనంత ఎక్కువ మందితో దరఖాస్తులు చేయించేలా అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తు రుసుముల ద్వారా ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం తెచ్చిపెట్టాలని అధికారులు యోచిస్తున్నారు.

జిల్లాల వారీగా దుకాణాలు..

జిల్లా	సంఖ్య
గుంటూరు	127
పల్నాడు	129
బాపట్ల	117

పోటెత్తుతున్న దరఖాస్తులు

గత వైకాపా ప్రభుత్వం నిర్దేశించిన బ్రాండ్లు మాత్రమే షాపుల్లో ఉండేవి. దీంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం బాగా వచ్చిపడేది. కానీ నూతన పాలసీలో అన్ని రకాల బ్రాండ్లు, తక్కువ ధరలకే లభ్యమయ్యేలా అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించింది. ఎవరైనా వచ్చి లాటరీలో షాపు దక్కించుకునేలా పారదర్శక విధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈసారి దరఖాస్తు రుసుము రూ.2 లక్షలు పెట్టి దాన్ని నాన్ రిఫండబుల్ అమౌంట్‌గా పేర్కొంది. దీంతో ఎవరైతే సీరియస్‌గా వ్యాపారం చేయాలనుకుంటున్నారో వారు మాత్రమే పోటీపడటం ఆపై వ్యాపార నిర్వహణ సామర్థ్యం ఉన్న వ్యక్తులు వస్తారని చెబుతున్నారు. గతంలో దరఖాస్తు రూ.10 వేలు ఉండేది. దీంతో ఎవరు పడితే వారు దరఖాస్తు చేసుకునేవారు. తీరా షాపు దకించుకున్నాక నిర్దేశిత లైసెన్సు ఫీజులో కట్టాల్సిన ఫీజులు కట్టకుండా మొహం చాటేసేవారు. తిరిగి వాటికి దరఖాస్తులు స్వీకరించాల్సి వచ్చేది. ప్రస్తుత పాలసీలో మాత్రం పట్టణ, రూరల్ ప్రాంతాల్లో వసూలు చేసే లైసెన్సు ఫీజు కూడా వేర్వేరుగా నిర్ధారించటంతో పాటు ఏ మండలంలో ఎన్ని షాపులకు పర్మిషన్లు ఇచ్చేది కూడా ముందుగానే వెల్లడించారు. దీంతో వ్యాపారులకు ఒక అవగాహన ఏర్పడింది. ప్రభుత్వం నిర్ణయించిన లైసెన్సు ఫీజు చెల్లించటానికి గతంలో మూడు వాయిదాలే ఉండేవి. ప్రస్తుతం దాన్ని ఆరు వాయిదాలకు పెంచారు. పాలసీలో ఇది వ్యాపారులకు అనుకూలమైన నిర్ణయమే.

విజిలెన్స్ విచారణకు మిర్చియార్డు మాజీ ఛైర్మన్లు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: గత అయిదేళ్లలో మిర్చియార్డులో జరిగిన అవినీతి, అక్రమాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది. అప్పట్లో యార్డు ఛైర్మన్లుగా చేసిన చంద్రగిరి ఏసురత్నం, మద్దిరెడ్డి సుధాకరరెడ్డి, నిమ్మకాయల రాజనారాయణలను విచారణకు హాజరు కావాలని అధికారులు ఆదేశించారు. దీంతో సుధాకరరెడ్డి, రాజనారాయణ శనివారం హాజరయ్యారు. వీరి హయాంలో క్రయవిక్రయాలు, జీరో, కటింగ్, బిల్లు టు బిల్లు, లైసెన్సుల రెన్యువల్స్, పార్టనర్‌షిప్ డీడ్‌లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం, వారు పనిచేయకపోయినా వేతనాలు చెల్లింపు, దుకాణాల కేటాయింపు జరిగిన తీరు తదితర అంశాలపై విజిలెన్స్ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. తాము నిబంధనలు అతిక్రమించలేదని, మార్కెటింగ్ చట్టం ప్రకారం న్యాయస్థానం, మార్కెటింగ్ కమిషనర్ ఆదేశాలు, పాలకవర్గం తీర్మానం మేరకే బాధ్యతలు నిర్వహించామని మాజీ ఛైర్మన్లు సుధాకరరెడ్డి, రాజనారాయణ సమాధానాలు ఇచ్చినట్లు సమాచారం. సంతృప్తి చెందని విజిలెన్స్ అధికారులు వివరాలు రాబట్టేందుకు ఇంకొందర్ని విచారించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు వివిధ వర్గాలకు చెందిన 30 మందికిపైగా విచారించి వివరాలు రాబట్టారు.

EENADU Classifieds

AGRI BUSINESS

NURSERY

శ్రీ మణికంఠ నర్సరీ&ఆర్గానిక్స్ (గ్రాఫ్టెడ్ వెజిటబుల్ ప్లాంట్స్) ☎ 9494964459

BUSINESS SERVICES

BUSINESS OFFER

... 98483 71937.

WANTED

... 9491415111, 8790797317.

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ ... 92485 72229.

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. Interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

BUILDING CONSTRUCTION

WATER PROOFING

... ✆ 80961 13137, 96424 58892.

EDUCATION

TUITIONS

H&H Tuitions CBSE, ICSE, State Syllabus Maths & Other Subjects Tuitions Centre for 6 to 10th Classes. Online Tuitions also available. Gnt. 80191 67167.

COACHING CENTRES

... EAPCET-2025 ... 73967 55801.

DISTANCE EDUCATION

... 10th, ఇంటర్ మరియు B.A, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA ... 73967 55801.

HOME NEEDS

MOSQUITO SCREENS

Fiber Glass Netlon Designer Mosquito Screens Flegent Colour Detachable Washable Free Estimation. Durga Prasad. ✆ 86340 02257, 98495 69111.

... UPVC Windows ... 99495 25123.

PEST CONTROL

... ISO ... ITC ... 90305 09880, 77021 27789.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat ... Ph:9246249543, 9000688888.

PROFESSIONAL SERVICES

VAASTU

... 96409 64570.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో ... 93999 55545.

... Agency ... budget ... ✆: 97010 78858.

... DTCP ... 97385 34567.

... 3 BHK ... 73823 96677.

FLAT FOR SALE

TADEPALLI

... 3 BHK (1750 S.Ft) ... ✆ 99088 45511, 99088 45111.

... AIIMS ... 3BHK 1880 Sft. S.Ft 3,100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

AMARAVATHI ROAD

... 2BHK, 1024 Sft ... XXX ... ✆: 94935 85777.

... 2Bhk 1280, 3Bhk 1645 ... 5,300/- ... 90308 07472.

... 2BHK, 1166 Sft ... 80192 77889.

A.T.AGRAHARAM

2BHK - 1226 sft & 3BHK - 1575 sft Deluxe premium new flats; ready to accupy @ SBI colony, near MNR convention Hall, A.T.Agraharam extn, Guntur. ✆ 98482 94559.

BRODIPET

2BED room flat 1200 sq.ft. E/F at Sarada Homes, 2/14 Brodipet Interior works finishing stage Cont: 94400 10110.

2BHK 1156 Sft ... 96424 44101: 98496 28582.

... 6/19 Rainbow Rich Land ... 1800 Sft. 3 BHK ... ✆ 9704139333, 9885700115.

GUJJANAGUNDLA

... SVN ... 3000 Sft ... 92469 68855.

SVN ... 4BHK (2890 Sft) ... 100% ... 94910 34747.

3BHK 1515 Sft. & 2BHK 1140 Sft ... 98481 34628, 9246646625.

SVN ... 3BHK(2500 Sft) ... 4th ... 88016 28146.

MANGALAGIRI

VJA, ... NRI ... ✆ 98480 82879.

NALLAPADU ROAD

గుంటూరు, నల్లపాడు ... 3B/R, 1528 Sft ... # 94400 53007.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్ ... 2BHK ... 3000 sft ... ✆ 91772 65959.

... YSR ... 3000 sft ... ✆ 93941 13848.

TENALI

తెనాలి ... LIC ... 130 ... G+4 ... 2BHK ... ✆ 90329 95995.

GENERAL

Ready to occupation full finished 2BHK flat's, Green park apartment, Nallapadu, 1230 sq.ft. All are E/F, Rera, DIST Approved, Cell: 97010 78858.

... 2BHK-845, 1200 sft ... 9701162258, 7569916405.

... 3BHK (2295 Sft) ... 94934 45666.

... 3BHK (2160 Sft) ... 94934 45666.

... YSR ... Flat No. 202 ... 1220 s.ft. ... Cont: 97015 41491.

... 2nd ... 501 ... Ph: 98493 38355.

... 3BHK - 2300 Sft ... 2BHK - 1150 Sft ... 94909 60449.

... 1120 & 1230 Sft, 2BHK, East & West ... Ready to Occupy ... ✆ 93939 37179, 83284 19438.

... RS ... Flat No.2 ... 9550195135, 9959831538.

... LIC ... 2400 sft ... 94919 42233.

... 1750 sft ... 3BHK ... Ph: 94910 35901.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

... 2BHK, 3BHK ... 98495 10021.

గుంటూరు, నల్లపాడు ... 3BR/R, 298 ... 92464 86559, 92944 03822.

BAPATLA

... 6000 ... 93939 39989.

BRODIPET

House for sale at 5/21 Brodipet, Guntur 35ft X 55.6ft (215.83yards), South and North Roads, price 60000 yard, Ph:8008999399.

... 5/21 ... (21X48) ... 118 ... 2BHK+ ... 85 LK. 94402 63600.

KOTHAPETA

... Dr.No: 12-14-7 ... 184 ... 99855 11611.

OLD GUNTUR

... 1.35 Ct/ 2BHK ... ✆ 99855 04748.

INNER RING ROAD

... 3 ... 4 ... 99453 42875.

... G+2 ... 63059 54796.

TENALI

తెనాలి ... 101 ... ✆ 62819 75149.

GENERAL

Guntur 257 Sq.Yds. SVN Colony, 6th Lane, Opp: Varalakshmi Old Age Home, Netaji Nagar Colony Rd. House for Sale. Ph: 9056789919.

... 98482 67598.

... G+1, 5,000 ... 94402 57131.

... MIVAN ... 4BHK ... 9666685222.

... 98481 48728.

... (16.5 x 33.5) ... RCC ... 97048 52333.

... G+1, 2BHK - 4 ... 266.66 Sq.yds (40X60) ... Cell: 80965 91391.

... 93915 26523. ... 93810 60509.

LAND FOR SALE

GENERAL

25 Acers Farm Land Sale @ Pidugurala A.P (Amaravathi) 18 Lakhs per Acer. Cont: 9908228185.

NH-16 ... (LP No.7/15) ... ORR ... 5,780 ... 99597 77928, 89783 69494.

10 సెంట్ల ... (45x96) ... Ph: 9505885993, 9393107955.

... 80 ... 98494 38306.

... 1/832 ... 60 ... 45x90 ... 93939377179.

... 18 ... 30 ... Ph: 93900 11971.

PLOT FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు to అమరావతి ... CRDA & RERA ... 97014 86924.

... CRDA LP ... 80% ... 15999/- Ph: 9030746514, 9441105255.

KOTHAPETA

... (60X45), 300 ... 99493 39199, 82474 29664.

NALLAPADU ROAD

... 450 ... (40x100) ... Ph: 93971 76039.

... CH ... 69X104 ... 815 ... 80743 37884.

NARASARAOPETA

... 290 ... 57 ... 63036 18198 & 98859 33636.

TENALI

... 200, 250 ... 80747 88127.

GENERAL

Guntur to Vijayawada Highway Rain Tree Building Opposite, 460 Sq.Yds. Highway 4th Site. Cont: Direct Owner Venkatesh - 9705999995.

CRDA Plot for Sale ... CRDA ... 16,500/- ... ✆ 85001 83894.

... 33x40 ... E/F ... 9505506049.

... DTCP ... 80 ... 94915 11566.

... RT C ... Extn. ... 266.66 (40X60) ... 98494 20824.

... 48 ... 25 ... 45 ... 65 ... 61 ... 93915 26523.

AP ... ✆ 92472 41154.

... CRDA ... 8,500/- ... 93900 37605.

... CRDA ... 250 ... 183 ... 73962 46599.

... Layout, Non ... 98484 32502.

... 45 ... 98483 71937 ...

గుంటూరు, RTC ... 60 ... 225 ... ✆: 94417 17250.

... 8000 ... D.No: 12-1-117, ... 98966 68822.

... 410 ... 450 ... 97008 52626.

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

SHOP FOR SALE

GENERAL

Guntur Arundelpet 9/3 of south facing new commercial space ... Ph: 9885796021, 8500445720.

LEASE

GENERAL

... 26 ... 9848159618.

LEASE/ RENT

GENERAL

... 4 ... 2500 Sft ... ✆: 93466 65750, 81259 30785.

WANTED

GENERAL

... ✆ 82977 01800.

TO LET

3bhk, Suryachandra Apartments, Brodipet, 1/17, Guntur. Cell No: 98499 55036 Tolet.

New 2.5 BHK; 1st Floor Perfect Vastu Flat for Rent in Rohani Residency 1st Ln, Sri Krishna Devaraya Nagar, Near LIC Colony, Guntur. Rent Rs: 13,000/-. ✆ 99086 52361 & 94931 92362.

Brodipet Indp E/F 6 Rooms 1000 Sft Two WRs Open Car Parking Govt/PSU Employees Brahmin/Vysya Families only ✆ 94910 44465 / 94959 58137.

3bhk furnished flat for rent@ 4/2 Pandaripuram, Guntur. With 4 Ac's, 2 Geyser, Chimney, Aquaguard, contact Ph: 93986 50728.

... Raintree ... ATM ... Rent ... 93947 12055.

గుంటూరు సిటీ ... 8-6-102 ... 30,000/- ... 99598 17484.

SVN ... SR Elite ... 4BHK (2890 Sft) ... 3rd ... 94910 34747.

... 2 BHK ... ✆: 83330 24850, 81218 03506.

800sft, 1st ... ✆ 91544 07814.

3 BHK Indep House, Semi furnished, car parking only for Employee's family, Nr. Max showroom, Brundavan Gardens, Guntur. ✆ 91544 07814.

... 1/18 ... 404 ... 2BHK ... Ph: 80197 89039.

COMMERCIAL

GODOWN for rent 7000 sft with metal roof top & separate good office room available at Kamma Sesaiah grounds, main road, Etukuru road, Guntur. Ph: 99847 77544.

... 700 ... ✆ 97019 99545, 94904 85878.

... 1650 Sft ... ✆: 98486 14420.

... 3rd ... 1000 Sft ... 91335 19353.

... G+5 ... 30,000 S.Ft ... ✆: 80880 28917.

VJA, ... Manor Food Plaza ... IInd ... 1500 S.Ft Plug & Play ... A/C ... ✆ 98484 67899.

... 16000 sft ... 94 ... 94494 51145.

... SBI ... 2000 sft, 1st, 2nd, 3rd ... 3000 sft ... ✆ 78715 04555.

... 1.25 ... 2 ... 24 ... ✆ 98667 32178.

గుంటూరు బ్రాడీపేట 4/11లో ... 1st Floor 1600 ... RCC ... Ph: 70321 37583.

... 3BHK ... (3600 Sft) ... 92467 72777.

NH-5, ... 315 ... 90304 72111.

... 5/1 ... 2 ... 10k ... 98482 20853.

... 3000 ... 1st ... Ph: 94949 97796.

... 800 sft & 1st ... 800 sft ... Ph: 94481 97803.

... 3/2 ... 1st ... 2 ... 90520 43456.

SECOND SALE

... Ph: 91000 69416.

JOBS

Wanted Field Assistants for Banking work. Guntur local male persons only: 63095 33476.

Wanted Qualified & Experienced academic Incharges, Teachers for I to V Classes all Subjects, PET & Receptionist (with computer knowledge) Sumedha High School, NGGO's colony, Guntur. 94408 84154.

TADEPALLI TVS showroom requires fresh & exp Service, Sales TL, Exec's, telecallers, computer operators. Sal: 12k+. Ph: 91331 98889.

Wanted Nursery - 2nd Experienced Mother Teachers, 3rd - 7th Telugu, Science Teachers. C.R. English Medium School, Old Guntur. 89489 99838.

Wanted Teachers to Teach English, Hindi, Maths, Science for 1st to 7th. Sri Pavan EM School, Near Chuttugunta, Guntur. 98480 53925.

Wanted Male/Female Accountant with 2 Yrs of exp. B.Com with Tally & Gst working exp. Time: 9AM - 7PM. Sal: 15k-20k. 98480 18386.

ASTRO Vision 3D Planetarium company Required Marketing executives experience 1year. Work at Guntur Dist. OFC: brundavangardens, gnt. 89198 90235.

Wanted Accountant Q: Graduate/CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, Word Knowledge to work at cold Storage & Chillies Business at Guntur. ✆: 93941 52990.

... 70135 30866, 79956 69966.

... Ph: 9866252220.

... 94942 85615.

... 90304 72111.

... 10th ... 25 to 35 ... Ph: 63017 16895.

... Hyd, VJA 20-50 ... 9441381122, 9440841122.

... 8 ... ✆ 98851 25515.

VODAFONE idea ... (M/F) ... ✆ 77991 22338, 99666 66573.

... 12 ... ATS ... 8106161821.

... 63004 90073, 63099 43859.

... ✆ 81431 98968, 95732 71161.

... 94931 73564.

... Chillies Export ... Tally & GST ... 1-2 ... Accountants (Female) ... 80560 04856.

... 15k-20k ... 10k-12k ... 70938 94522, 72070 76872.

... 17K. ✆ 85209 80099, 85208 74499.

... 18K ✆ 96405 28899, 96406 48899.

... Smart Mobile ... 10,000/- to 30,000/- ... Whatsup ... ✆ 8885553830.

... 94457 ... 98494 14145.

A.R.వాటర్ సొల్యూషన్స్ ... ITI ... 96407 35586, 88867 08618.

... ✆ 94416 92877.

... A/C & Coolers ... (towerac.com) ... 18-25,000/- ... ✆ 91771 77244.

... 89888 73339, 95020 55553.

... ✆ 98875 ... bhavansguntur@gmail.com

... (3) ... MS Office, Excel. Age - 30 below, ... 89191 23165.

... 10th ... 9000/-. 73866 00033.

Urgently Need Reception Cum Councillor in Vaddeswaram (Tadepally) Contact: 88854 55477.

... 30,000/- ... 89784 80429/35.

... (ANM, GNM, B.Sc ...) ... 0863 2244277, 99598 12978.

... 89784 80429/35.

... 25,000/- 99429 03574.

... (Excel) ... ✆ 99416 19117.

... 82475 65336.

... 96423 62299, 97019 59960.

... 25,000/- ... ✆ 6301330889, 6300799407.

... B.Tech ... bramanjicontractor@gmail.com ... ✆ 7995557831.

... CA ... B.Com ... Tally ... 94903 12452.

... P/T ... Ph: 99498 39400.

... 30 ... 50 ... Ph: 94908 47261.

To Be Continued P.No: 16

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

విశాఖపట్నంలో 'బిగ్ భారత్ లీగ్' పోటీలు



లోగో ఆవిష్కరిస్తున్న మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి

తాడేపల్లి, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో డిసెంబరులో జరిగే బిగ్ భారత్ క్రికెట్ లీగ్ పోటీల లోగోను రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. బీబీఎల్‌లో ప్రభుత్వ, కార్పొరేట్, ప్రైవేటు సెక్టార్‌కు సంబంధించిన వంద జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు పూర్తిగా ఐపీఎల్ తరహాలో జరుగుతాయని పేర్కొన్నారు. అన్ని మ్యాచ్‌లు విశాఖలోనే జరుగుతాయని చెప్పారు. ఏపీలోని అన్ని సెక్టార్లలో ఉన్న వారంతా ఇందులో పాల్గొనాలని కోరారు.

గోశాల ఏర్పాటుకు స్థల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ అలీంబాషా

మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి చెందిన స్థలంలో గోశాల ఏర్పాటుకు హరేకృష్ణ మూవెంట్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో నగరపాలక కమిషనర్ అలీంబాషా, ఆలయ సహాయ కమిషనర్ రామకోటిరెడ్డి, హరేకృష్ణ మూవెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం ఆ స్థలాన్ని పరిశీలించారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

తుళ్లూరు, న్యూస్‌టుడే : ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి నియోజకవర్గంలో ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం వద్దనున్న కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు ధనేకుల వెంకట సుబ్బారావు, పుట్టి రామచంద్రరావు, కంతేటి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత అభివృద్ధి కోసమే నైపుణ్య గణన




పరిశీలిస్తున్న ఓఎస్‌డీ డాక్టర్ కల్యాణ్ తదితరులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే : ప్రజలకు మేలు చేసేందుకు, విద్యా, ఉపాధి రంగాల్లో సాధించాల్సిన ప్రగతి, యువత కోసం తీసుకోవాల్సిన ప్రభుత్వ చర్యలు తదితర అంశాల కోసం నైపుణ్య గణనకు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నారని ప్రధాన కార్యదర్శి ఓఎస్‌డీ డాక్టర్ బి.కల్యాణ్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘు తెలిపారు. స్థానిక అలీనగర్‌లో జరుగుతున్న కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈవోపీఆర్డీ జవహర్‌లాల్ నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

చెత్త పన్ను రద్దుతో ఆనందోత్సాహాలు

ప్రజలపై తగ్గనున్న అదనపు భారం



"గత ప్రభుత్వ హయాంలో చెత్త మీద పన్ను వేశారు. కానీ ఇంటి నుంచి వ్యర్థాలను తొలగించ లేదు. రాష్ట్రంలో ఈ రోజు నుంచి చెత్త పన్ను వసూలు చేయవద్దని అధికారులను ఆదేశిస్తున్నా. వచ్చే కేబినెట్ సమావేశంలో దీన్ని ప్రవేశపెట్టి ఆమోదం పొందిన తర్వాత ఉత్తర్వులు ఇస్తాం"

- ఈ నెల 2న గాంధీ జయంతి సందర్భంగా కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పర్యటించి అక్కడ జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న మాటలివి.

ప్రత్తిపాడు, మంగళగిరి, తాడేపల్లి, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వం 2021 అక్టోబరు నుంచి చెత్తపై పన్ను వసూలు చేపట్టింది. ఇంటి నుంచి వ్యర్థాలు సేకరించినందుకు ఒక్కో ఇంటికి నెలకు రూ.60, ఏడాదికి రూ.720ల చొప్పున వసూలు చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో అధికారులు ప్రతి ఇంటికి ఇంటి పన్నుతో పాటు చెత్త పన్ను వసూలు చేశారు. కానీ ప్రతి గృహం నుంచి చెత్త సేకరణ మాత్రం చేపట్టలేదు. తూతూమంత్రంగా వ్యర్థాలు సేకరించి చేతులు దులుపుకొన్నారు. కనీసం హరిత రాయబారులకు వేతనాలు కూడా సరిగా ఇవ్వక పోవడంతో ఇంటి నుంచి చెత్త సేకరణ చాలా గ్రామాల్లో నిలిచింది.

రూ.కోట్లు ప్రజాధనం నిరుపయోగం

ఈ నేపథ్యంలో పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం క్షీణించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీన్ని మెరుగు పరచాలని స్థానికులు చేసిన అర్జీలను సైతం అధికారులు పక్కన పెట్టారని ఆరోపణలు ఉన్నాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి ఈ ఆటో, రిక్షాలను కొనుగోలు చేసి వినియోగించక పోవడంతో అవి తుప్పుపట్టి మరమ్మతులకు గురయ్యాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగంగా మారింది. ఈ సమస్యలన్నింటిని గుర్తించి కూటమి ప్రభుత్వం చెత్త పన్ను రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

నియోజకవర్గం	ప్రత్తిపాడు
మండలాలు	గ్రామీణ గుంటూరు, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను
గ్రామ పంచాయతీలు	77
చెత్త పన్ను వసూలు చేసే గృహాలు :	సుమారు 70 వేలు
ఏడాదికి చెత్త పన్ను	రూ.720
చెత్త పన్ను రద్దుతో ప్రజలపై తగ్గిన భారం:	రూ.5.04కోట్లు

వసూలు నిలిపేశాం

చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించడంతో వసూలు చేయడం నిలిపేశాం. ఇకపై కూడా వసూలు చేయం.
-షేక్.ఖాజా, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, ప్రత్తిపాడు



వ్యర్థాలు సేకరిస్తున్న కార్మికులు (పాత చిత్రం)

మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇలా...

మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 91,728 గృహాల నుంచి నగరపాలక అధికారులు చెత్త సేకరిస్తూ వారి నుంచి పన్ను వసూళ్లు చేసేవారు. నగరంలో సుమారు రోజుకి 146.6 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి జరుగుతోంది. మంగళగిరి మండలంలో రూ.2.37 కోట్లు లక్ష్యంగా పెట్టుకుని చెత్త పన్ను వసూళ్లు చేశారు. మంగళగిరిలో రూ.2.79 కోట్లు పన్ను విధించారు. తాడేపల్లిలో మరో రూ.2 కోట్లు వ్యర్థాలపై గత వైకాపా ప్రభుత్వం ప్రజల నుంచి ముక్కుపిండి వసూళ్లు చేసింది. దీన్ని ప్రజలు నిరాకరించడంతో చెత్త పన్నును కూడా ఇంటి పన్నుకు జోడించి వసూళ్లు చేశారు. దీంతో దాదాపుగా రూ.7 కోట్లకు పైగా చెత్త పన్నును నగరంలో వసూళ్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రజల్ని వేధించారు. ప్రస్తుతం ఈ పన్ను రద్దుతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుంది.

వాగు దాటాలంటే కర్రలే ఆధారం

చిత్రం చెప్పిన కథ



అవస్థలు పడుతూ ప్రజల రాకపోకలు

మండలంలోని గుండాలపాడులో గ్రామ శివారులోని వాగు దాటి వెళ్లలేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు అందులో నీటి ఉద్ధృతి ఎక్కువగా ఉంటోందని, ఆ సమయంలో అటుగా పొలాలకు, శ్మశాన వాటికకు వెళ్లాలంటే కర్రలు వరుసగా కట్టుకుని వాటిపై నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ సమస్య ఏళ్లుగా ఉన్న ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వాగుపై వంతెన ఏర్పాటు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఫిరంగిపురం గ్రామీణం

అమీనాబాద్ పంచాయతీ కార్యదర్శిగా జ్యోత్స్న

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని అమీనాబాద్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా జ్యోత్స్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన కిశోర్‌బాబు బదిలీపై ఫిరంగిపురం వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు ఆమెకు స్వాగతం పలికారు. ముందుగా కిశోర్‌బాబును సన్మానించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

మంగళగిరి, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్లు మరమ్మతులు కారణంగా మండలంలోని ఆత్మకూరు పరిధిలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆ శాఖ డీఈఈ సురేష్‌బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏఎన్‌యూలో ఎన్‌సీసీ శిక్షణ శిబిరం

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎన్‌సీసీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈనెల 14 వరకు ఈ శిబిరం కొనసాగుతోందని, గుంటూరు 25వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సిద్ధు చెప్పారు. ఈ శిబిరంలో దేశంపై గౌరవాన్ని పెంపొందించేలా, సమాజం పట్ల బాధ్యత, సంప్రదాయం, భాషా నైపుణ్యాల పెంపు, న్యాయకత్వ లక్షణాలు, యోగా, పరుగు, ట్రాఫిక్ నిబంధనలు, ఫైర్ ఫైటింగ్, ప్రకృతి విపత్తుల సమయంలో అనుసరించాల్సిన పద్ధతులు, ప్రేరణ, ఆధ్యాత్మికం, తదితర అంశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ ఇస్తామన్నారు. వీటితో పాటు ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, నృత్యాలు, పాటల పోటీలు నిర్వహిస్తామని సిద్ధు తెలిపారు. ఈ శిబిరంలో 15 కళాశాలలు, 30 పాఠశాలల నుంచి దాదాపు 600 మంది క్యాడెట్లు పాల్గొంటున్నారని చెప్పారు.

8న తెనాలిలో వేదసభ

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: దసరా నవరాత్రుల సందర్భంగా వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 8న నాజరుపేట వేద పాఠశాలలో వేదసభ నిర్వహించనున్నట్లు సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

స్వర్ణాంధ్ర సాధనకు కృషి



ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ వీరరాఘవయ్య

పెదనందిపాడు, న్యూస్‌టుడే : స్వర్ణాంధ్ర సాధించేందుకు అందరూ కలసి కట్టుగా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ప్రిన్సిపల్ వీర రాఘవయ్య అన్నారు. స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత నైపుణ్యాలు సాధించే దిశలో ముందుకు వెళ్లాలని కోరారు. తొలుత స్వర్ణాంధ్ర అంశంపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.



అప్రోచ్ రోడ్డుకు కాంక్రీటు వేసిన దృశ్యం

చేయి చేయి కలిపారు.. సమస్య పరిష్కరించారు

స్పందనకు వందనం

వరగాని(పెదనందిపాడు), న్యూస్‌టుడే : గత నెల 29న 'అప్రోచ్ రోడ్డుకు కోత' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అన్నదాతలు స్పందించారు. వరగాని- గుంటూరు రహదారిలో మేకల వాగుపై వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు కోతకు గురైన చోట రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సుమారు రూ.50 వేల ఖర్చుతో కాంక్రీటు వేయించారు. వాహనాల రాకపోకలకు అనువుగా చేశారు.



దుగ్గిరాల: శృంగారపురంలో..



బోయపాలెం: కూరగాయలతో..



పెదనందిపాడులో..



మంగళగిరిలో..



తాడేపల్లి దివ్యక్షేత్రంలో..

అన్నపూర్ణేశ్వరి..అఖిలాండేశ్వరి



మంగళగిరి: అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయంలో..



ప్రత్తిపాడులో..

మంగళగిరి, ప్రత్తిపాడు, తాడికొండ నియోజకవర్గాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మూడోరోజు శనివారం వైభవంగా కొనసాగుతున్నాయి. పలు దేవాలయాల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక లలిత సహస్రనామ పారాయణం చేశారు.

- న్యూస్‌టుడే, బృందం



బతుకమ్మ వేడుకల్లో చిప్స్ ఫార్మశీ విద్యార్థులు



పెదవడ్లపూడిలో..

మెరుగైన సేవలందించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే : రూరల్ మండలం పరిధిలో వివాదాలకు తావు లేకుండా ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు రూరల్ మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

సీఎం సహాయ నిధికి విరాళం



ఎమ్మెల్యే రామాంజనేయులుకు చెక్కు అందిస్తున్న తెదేపా మైనార్టీ నాయకులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : విజయవాడ వరద బాధితుల కోసం తెదేపా ప్రత్తిపాడు నియోజకవర్గం మైనారిటీ సెల్ తరపున రూ.25 వేల సాయం చేశారు. దీనికి సంబంధించిన చెక్కును క్యాంపు కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే డాక్టరు బి.రామాంజనేయులుకు శనివారం అందించారు. మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్.జానీ, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ, నాయకులు ఖలీల్ బేగ్, షేక్.నాగుల్‌మీరా, బాజీబాబు తదితరులు పాల్గొన్నారు.

చేతి పంపులకు మరమ్మతులు



మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో మండలంలోని నవులూరు వివిధ కాలనీల్లో పని చేయని చేతి పంపులకు నగరపాలక అధికారులు శనివారం మరమ్మతులు చేపట్టారు. దీంతో ఆయా ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, మంగళగిరి

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? తాడికొండ గ్రామ శివారులో కంతేరు రోడ్డు ప్రధాన రహదారి వద్ద వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయాయి. **-షారుక్, గ్రామస్థుడు**

✔ పారిశుద్ధ్య కార్మికులతో వాటిని వెంటనే తొలగిస్తాం.
- శ్రీనివాసరెడ్డి, పంచాయితీ కార్యదర్శి, తాడికొండ

? బడేపురం శివారులో రహదారి మలుపు వద్ద వీధి దీపాలు లేక గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. **- మణికంఠ, గ్రామస్థుడు**

✔ వీధి దీపాలు త్వరలో ఏర్పాటు చేస్తాం. ప్రజల ప్రయాణానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకుంటాం.
- రవి కుమార్, విద్యుత్తు శాఖ ఏఈ, తాడికొండ

? తాడికొండ బీసీ కాలనీ సమీపంలో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. **- వాసు, గ్రామస్థుడు**

✔ కాలువలో పూడిక తీసి వ్యర్థాలు తొలగిస్తాం. క్లోరినేషన్ చేయిస్తాం. **-శ్రీనివాసరెడ్డి, పంచాయితీ సెక్రటరీ**

– న్యూస్‌టుడే, తాడికొండ

పొంచి ఉన్న ప్రమాదం



మండల కేంద్రంలోని తాగునీటి చెరువు సమీపంలోని పొలాల్లో విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగింది. అది ఎప్పుడు కూలుతుందోనని భయపడాల్సి వస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి దాన్ని సరి చేయాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, మేడికొండూరు

ఘనంగా స్వాగతోత్సవం

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే : మండలంలోని వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జూనియర్ విద్యార్థులకు స్వాగత వేడుకలు జరిగాయి. కళాశాల ఛైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ త్వరలో బీటెక్ పూర్తి చేసే విద్యార్థులు, ఉపాధి, ఉద్యోగ రంగాలలో స్థానాలు సాధించాలని కోరారు. కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, ప్రిన్సిపల్ పి.బాబు, సంచాలకుడు హరిబాబు పాల్గొన్నారు.

కౌలు రైతులను ఆదుకోండి

తాడేపల్లి, న్యూస్‌టుడే : ఇటీవల కురిసిన వర్షాలతో పంట కోల్పోయిన కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు కోరారు. శనివారం మండలంలోని కుంచనపల్లిలో కౌలు రైతులను ఆయన కలసి వారితో మాట్లాడారు. సంఘ జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు, మండల కార్యదర్శి కాజ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

గులాబీ రంగు పురుగు నియంత్రణకు చర్యలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : పత్తిలో గులాబీ రంగు పురుగు నియంత్రణకు రైతులు విన్నూతన పద్ధతి పాటించాలని ఏవో సుధారాణి అన్నారు. మండలంలోని వరగానిలో శనివారం నాట్‌కో ప్రతినిధి ప్రభాకర్‌తో కలిసి ఆమె పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

తుళ్లూరు, న్యూస్‌టుడే : అనంతవరంలో శనివారం మద్దినేని రామ తులశమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు రమేష్, రాంబాబు శంకర్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి పరిసర గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 15 మందికి కొలువులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : తుమ్మలపాలెంలోని మిట్టపల్లి ఇంజినీరింగ్ మహిళా కళాశాలలో క్యూ- స్పైడర్ కంపెనీ శనివారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 15 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సి.రవికాంత్ చెప్పారు. కళాశాల కార్యదర్శి సత్యనారాయణ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఏవో శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువతులకు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. తెనాలికి చెందిన అమల, పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని మురికిపూడికి చెందిన దివ్య స్నేహితురాళ్లు. శనివారం కావడంతో దివ్య తెనాలిలోని అమల ఇంటికి వెళ్లి ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై తిరిగి బయలుదేరారు. ఈ క్రమంలో కాటూరి వైద్య కళాశాల సమీపంలోకి రాగానే వారి ముందు వేగంగా వెళ్తున్న కారు ఒక్కసారిగా ఎడమ వైపునకు రావడంతో వెనుక నుంచి ఆ కారును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో వాహనం నడిపిన అమల తలకు తీవ్రగాయాలు కాగా, దివ్యకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు. వైద్యులు ఇచ్చిన నివేదిక, బాధితురాళ్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తానని ఎస్సై నాగేంద్ర తెలిపారు.

యడ్లపాడు, న్యూస్‌టుడే : పెదనందిపాడు మండలం అన్నవరానికి చెందిన నంగినేని సందీప్, అతడి పెదనాన్న సంగినేని రోశయ్య వ్యక్తిగత పనులపై శనివారం జాతీయ రహదారిపై కారులో పల్నాడు జిల్లా చిలకలూరిపేట వైపు వెళ్తున్నారు. తిమ్మాపురం సమీపంలో నూతన బైపాస్ రహదారి నిర్మించే ప్రాంతం వద్ద స్పీడ్ బ్రేకర్లు ఉండటంతో కారు వేగం తగ్గింది. దీంతో వెనుక నుంచి వస్తున్న లారీ వేగాన్ని అదుపు చేయలేక కారును ఢీకొట్టింది. ప్రమాదంలో రోశయ్య గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైనేజీ నిండా పూడిక..నీరు పారేదెలా పాలకా?



ముట్లూరు సమీపంలో వరదనీటిలో పొలం(పాతచిత్రం)

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే

ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గాల్లో చేబ్రోలు, గ్రామీణ పొన్నూరు, వట్టిచెరుకూరు, కాకుమాను మండలాల్లో విస్తరించిన చేబ్రోలు సైడు డ్రైయిన్‌లో పెరిగిన కంపచెట్లు, పూడిక పంటలను నట్టేటముంచాయి. ఈ డ్రైయిన్ చేబ్రోలు మండలం వడ్లమూడి నుంచి కాకుమాను మండలం కొల్లిమర్ల వరకు 18 కి.మీ పొడవున విస్తరించి ఉంది. సుమారు 25 వేల ఎకరాల్లో విస్తీర్ణం నుంచి వరదల నీరును ఈ డ్రైయిన్ తరలిస్తోంది. ఇంత ప్రాధాన్యం ఉన్నా దాన్ని గత ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి చేయకపోవడంతో ఇందులో నీటి ప్రవాహానికి కంపచెట్లు అడ్డుగా నిలిచాయి. డ్రైయిన్ బెడ్‌పై నిలిచిపోయిన మట్టి దిబ్బలు వరదకు అడ్డు పడ్డాయి. దీంతో పాతరెడ్డిపాలెం, కోవెలమూడి, ముట్లూరు, కొల్లిమర్ల ప్రాంతాల్లోని సుమారు 5 వేల ఎకరాలలో పంటలు ఎండిపోయాయి. గడిచిన మూడు సంవత్సరాలలో వరి నాట్లు వేసే సమయంలో పంటలు వరద ముంపునకు గురయ్యాయి. పంట చేతికి అందే సమయంలో వచ్చే వరదలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది.



కాల్వలో పెద్ద ఎత్తున పెరిగిన కంపచెట్లు

మైనర్‌లోనూ ఇదే పరిస్థితి

చేబ్రోలు సైడు డ్రైయిన్‌కు అనుబంధంగా పలు మైనర్ డ్రైయిన్లు ఉన్నాయి. వీటిలోనూ పూడిక తొలగింపు పనులు నిర్వహించలేదు. దీంతో కాల్వలలో మట్టి నిల్వలు పెరిగి వరి పంట మూడేళ్లుగా వరదల పాలవుతోంది. కర్షకుల పంటలు నీటి మునిగిపోతున్నాయి.

✤ దీనిపై ఏఈ జాన్‌బాబు మాట్లాడుతూ పూడిక తొలగింపు పనులు నిర్వహణపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చే వేసవిలోనైనా పూడిక తొలగించి తీరుతామని చెప్పారు.

తెనాలి

•తెనాలి • పొన్నూరు

గ్రంథాలయ దస్త్రాల పరిశీలన

కొల్లిపర, న్యూస్‌టుడే: ఆధునిక గ్రంథాలయాలు యువతకు బాసటగా నిలుస్తాయని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బర్తమ్మ అన్నారు. కొల్లిపర శివారు గుదిబండివారిపాలెంలోని గ్రంథాలయాన్ని శనివారం ఆమె సందర్శించారు. సిబ్బంది పనితీరు, పుస్తకాల నిర్వహణ, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల కోసం వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. వినియోగదారుల మనసు తెలుసుకుని వార్తాపత్రికలు, పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. సభ్యత్వ నమోదు పెంపుపై దృష్టిసారించాలన్నారు. గ్రంథాలయశాఖాధికారి బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం


సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల, శైవ సదనంలో శనివారం వేర్వేరుగా నిర్వహించిన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంలో స్వరలయ వేదిక వ్యవస్థాపకుడు సాయి లక్ష్మణ, దీవి కృష్ణమాచార్యులు, దేవయోజనం అరుణ విశ్రాంత ఉపాధ్యాయులు దాసరి వెంకట రామ్‌ప్రసాద్, ఉయ్యూరు జయప్రద, ఈఎల్‌వీ అప్పారావు, చావలి సద్యోజాతం, మామిళ్ళపల్లి మృత్యుంజయప్రసాద్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. తొలుత వారు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ఏఎన్‌యూలో ఎన్‌సీసీ శిక్షణ శిబిరం

ఏ.ఎన్‌.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎన్‌సీసీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈనెల 14 వరకు ఈ శిబిరం కొనసాగుతుందని, గుంటూరు 25వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సిద్దు చెప్పారు. ఈ శిబిరంలో దేశంపై గౌరవాన్ని పెంపొందించేలా, సమాజం పట్ల బాధ్యత, సంప్రదాయం, భాషా నైపుణ్యాల పెంపు, నాయకత్వ లక్షణాలు, యోగా, పరుగు, ట్రాఫిక్ నిబంధనలు, ఫైర్ ఫైటింగ్, ప్రకృతి విపత్తుల సమయంలో అనుసరించాల్సిన పద్ధతులు, ప్రేరణ, ఆత్మవిశ్వాసం, తదితర అంశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ ఇస్తామన్నారు. వీటితో పాటు ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, నృత్యాలు, పాటల పోటీలు నిర్వహిస్తామని సిద్దు తెలిపారు. ఈ శిబిరంలో 15 కళాశాలలు, 30 పాఠశాలల నుంచి దాదాపు 600 మంది క్యాడెట్లు పాల్గొంటున్నారని చెప్పారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి

పొన్నూరు, న్యూస్‌టుడే: నిడుబ్రోలులోని పీబీఎన్ కళాశాలకు వెళ్లే రహదారిలో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని పీబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.శివకుమారి పురపాలక సంఘ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబును కలిసి వినతి పత్రం అందజేశారు. రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడంతో విషసర్పాలు సంచరించడంతో ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించే విద్యార్థులు భయపడుతున్నారని కమిషనర్ దృష్టికి ఆమె తీసుకువచ్చారు.

సొసైటీ సర్వసభ్య సమావేశం నేడు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి తపాలా, టెలికం ఎంప్లాయిస్, మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ త్రిఫ్ట్, క్రెడిట్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం10 గంటలకు తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు.

వేదశాస్త్ర విద్వన్మ మహాసభ..

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వేదశాస్త్ర విద్వన్మ మహాసభ ఆదివారం రామలింగేశ్వరపేట తోటవారి వీధిలోని చంద్రశేఖర గురుపాదుకాల పీఠంలో నిర్వహించనున్నట్లు విష్ణుభట్ల ఆంజనేయ చయనులు ఒక ప్రకటనలో తెలిపారు.

8న తెనాలిలో వేదసభ

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: దసరా నవరాత్రుల సందర్భంగా వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 8న నాజరుపేట వేద పాఠశాలలో వేదసభ నిర్వహించనున్నట్లు సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

7న వినికిడి లోపాలకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దీన్‌దయాళ్ శ్రావణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న జిల్లా ఆసుపత్రి సత్వర చికిత్సా కేంద్రంలో వినికిడి లేని వారికి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి పరికరాలు అందించనున్నట్లు సూపరింటెండెంట్ సౌభాగ్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు విధిగా ఆధార్, రేషన్ కార్డుల నకలు ప్రతులు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, సదరం ధ్రువపత్రం తీసుకురావాలని ఆమె సూచించారు

ఖాళీ స్థలాలు..
అంటువ్యాధులకు నిలయాలు

పొన్నూరు, న్యూస్‌టుడే: గత ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వ్యవహరించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. పట్టణ పరిధిలోని టీచర్స్‌కాలనీ, వీవర్స్ కాలనీ, బాలాజీనగర్, డీవీసీ కాలనీ, నిడుబ్రోలు, పాత పొన్నూరు తదితర ప్రాంతాల్లో నివేశన స్థలాలు కొన్ని ఖాళీగా ఉండటంతో పిచ్చిమొక్కలు మొలిచి దట్టమైన పొదలుగా మారుతున్నాయి. మొక్కలు గుబురుగా ఉండడంతో విషసర్పాలు సంచరిస్తుండటంతో స్థానికులు భయపడుతున్నారు. ఆ స్థలాలు శుభ్రపర్చే విధంగా తగు చర్యలు చేపట్టాలని అనేక మార్లు అధికారులకు విన్నవించినప్పటికీ స్పందించడంలేదని వాపోతున్నారు.


29వ వార్డు ఖాళీ స్థలంలో నిలిచిన నీరు


24వ వార్డులో ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలు

● క్యాబిన్‌పేట, రైలుపేట, శాంతినగర్, అంబేద్కర్‌నగర్, 29వ వార్డు తదితర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలు పల్లంగా ఉన్నాయి. వర్షాలు కురిసినప్పుడు ఆ ప్రాంతంల్లోకి వర్షపునీరు చేరి బయటకు పోయే మార్గంలేకపోవడంతో రోజుల తరబడి అక్కడే నిల్వ ఉంటున్నాయి. వర్షపునీటిలో దోమలు గుడ్లు పెడతాయి. కేవలం 10 రోజుల లోపే అవి దోమలుగా మారతాయని వైద్యులు చెబుతున్నారు. ఆ దోమకాటు వల్ల కొన్ని ప్రాంతాల్లో విషజ్వరాలు సోకుతున్నాయి. ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు స్పందించి ఖాళీ స్థలాల్లో మొలిచిన పిచ్చిమొక్కలను తొలగించడంతో పాటు వర్షపు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

● దీనిపై ప్రజారోగ్యశాఖాధికారి శ్రీనివాసరావును న్యూస్‌టుడే వివరణ కోరగా ఖాళీ స్థలాలను శుభ్రపరిచే విధంగా చూస్తామని, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ లేకుండా ఉండేలా స్థలాల యజమానులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు.

పొన్నూరు పట్టణంలో		
వార్డులు	:	31
కుటుంబాలు	:	18,005
జనాభా	:	61,500
ఖాళీ స్థలాల సంఖ్య	:	1,250

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పట్టణంలోని డీవీసీ కాలనీకి వెళ్లేమార్గంలో సాగునీటి కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో స్థానికులు భయపడుతున్నారు. -కె.సత్యనారాయణ

✔ వంతెనకు మరమ్మతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటా. - అపర్ణ, సహాయ ఇంజినీర్

? పట్టణంలోని షరాఫ్‌బజార్‌లో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తోంది. కాలువను శుభ్రపరిచేలా తగు చర్యలు చేపట్టాలి. -షేక్ బుడే, షరాఫ్ బజార్

? వ్యర్థాలను తొలగింప చేస్తాం -శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి - న్యూస్‌టుడే, పొన్నూరు

చెత్త తొలగింపు

స్పందనకు వందనం

మేమున్నాం... మీకు తోడుగా శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి ప్రజారోగ్యశాఖాధికారులు స్పందించారు. అంబేడ్కర్‌నగర్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. -న్యూస్‌టుడే, పొన్నూరు

మార్గదర్శకులు నన్నపనేని వెంకట్రావు


ఎన్‌వీఆర్ పురస్కారాలను పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్ నుంచి అందుకుంటున్న డాక్టర్ దక్షిణామూర్తి, లంకా సూర్యనారాయణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: విలువలతో కూడిన జీవన విధానాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా ఆచరించి చూపించిన మార్గదర్శకులు నన్నపనేని వెంకట్రావు అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యునికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. నన్నపనేని వెంకట్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో తెనాలిలోని ఎన్‌వీఆర్ కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం నిర్వహించిన పురస్కారాల ప్రదానోత్సవంలో వారు మాట్లాడారు. డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి, లంకా సూర్యనారాయణలకు ఎన్‌వీఆర్ పురస్కారాలను అందించారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు నన్నపనేని సుధాకర్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వాసవీ కన్యకా పరమేశ్వరి పీఠాధిపతులుగా ప్రజ్ఞానంద సరస్వతి


ప్రజ్ఞానంద సరస్వతికి పండ్లు అందజేస్తున్న గోవిందరాజులు, కృష్ణ, వెంకటకృష్ణమూర్తి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: పెనుగొండలోని అఖిలభారత ఆర్య వైశ్య వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి పీఠం పీఠాధిపతులుగా గంగానమ్మ పేట సాలిగ్రామ మఠం ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాపీఠం పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాలస్వామి)ని ఎన్నుకున్నట్లు పెనుగొండ సత్రం అధ్యక్ష, కార్యదర్శులు పి.ఎన్.గోవిందరాజులు, కె..ఆర్ కృష్ణ పేర్కొన్నారు. వీరు శనివారం తెనాలిలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సత్రం సభ్యుడు నంబూరు వెంకటకృష్ణ మూర్తి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా వారు మర్యాదపూర్వకంగా ప్రజ్ఞానంద సరస్వతిని కలిసి పండ్లను బహూకరించారు. తొలుత వారు దసరా నవరాత్రులు నిర్వహిస్తున్న బోసురోడ్డులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వైకుంఠపురం ఆలయ కమిటీ పూర్వ ఛైర్మన్ పుప్పల వరదరాజులు తదితరులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సత్రం ఉపాధ్యక్షుడు ఎస్.సతీష్, రావూరి సుబ్బారావు, కోశాధికారి గోపు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వరరావు, ముద్దాభక్తుని రమణయ్య, కోన వెంకట నాగేశ్వరరావు, దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అత్తోటలో తెనాలి డబుల్‌హార్స్ అవుట్‌లెట్


డైరెక్టరు లక్ష్మీ శైలజకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సిబ్బంది

కొల్లిపర, న్యూస్‌టుడే: నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారుల హృదయాల్లో సముచిత స్థానం దక్కించుకున్నామని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ డైరెక్టర్ మునగాల లక్ష్మీ శైలజ అన్నారు. కొల్లిపర మండలం అత్తోట సమీపంలోని మహదేవ్‌డాల్ ఇండస్ట్రీస్ చేరువలో అవుట్ లెట్‌ను (చిల్లర అమ్మకం) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ విక్రయాల విజయాలకు ఇదొక మైలురాయిగా అభివర్ణించారు. కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ న్యాయ సలహాదారుడిగా నర్రా

ఎ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం న్యాయసలహాదారుడిగా ప్రముఖ న్యాయవాది నర్రా శ్రీనివాసరావును నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎన్‌యూకి సంబంధించిన కేసులలో న్యాయ సలహాలు తీసుకునేందుకు నర్రా శ్రీనివాసరావు సేవలను వినియోగించకోనున్నారు. ఏడాది పాటు ఏఎన్‌యూ న్యాయసలహాదారుడిగా పనిచేస్తారని రిజిస్ట్రార్ ఉత్తర్వులలో పేర్కొన్నారు.


గంగానమ్మపేట: అన్నపూర్ణదేవిగా..


శివాజీచౌక్: కాశీ అన్నపూర్ణ అలంకరణ


బోసురోడ్డు: లలితా త్రిపుర సుందరీ దేవిగా వాసవి మాత


రామస్వామిపేట: ధాన్యలక్ష్మి రూపంలో


పొన్నూరు: కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో..


పొన్నూరు: కనకదుర్గా భవానీ


నిడుబ్రోలు శివాలయంలో..


పెదకాకాని: అన్నపూర్ణా దేవిగా భ్రమరాంబ


చేబ్రోలు: శలపాడులో..


కొల్లిపర ముక్తేశ్వరస్వామివారి ఆలయంలో..


అత్తోట తూర్పు బజారులో కామాక్షి తల్లిగా..


చివలూరు రామలింగేశ్వరస్వామి ఆలయంలో

జగన్మాతా నమోస్తుతే..

దసరా నవరాత్రుల ఉత్సవాలు శనివారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని ఆలయాల్లో కొలువైన అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ, కాశీ అన్నపూర్ణ, లలితా త్రిపుర సుందరీ దేవి, ధాన్యలక్ష్మి తదితర అలంకారాల్లో దర్శనమిచ్చారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గమ్మ ప్రతిమలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుంకుమ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. -న్యూస్‌టుడే, బృందం


పొన్నూరు: కుంకుమ పూజలో మహిళలు

యువ మేధో శక్తులను పరిశోధనల వైపు మళ్లించాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీఈవో గీతా కిరణ్

పొన్నూరు, న్యూస్‌టుడే: యువ మేధో శక్తులను పరిశోధనల వైపు మళ్లించాలని కర్ణాటక రాష్ట్రం హసన్ ప్రాంతంలోని ఎమ్‌ఈ-ఆర్ఐఐఎస్ఈ ఫౌండేషన్ సీఈవో ఎ.గీతా కిరణ్ పేర్కొన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇగ్నైటింగ్ యంగ్ మైండ్స్ ఫర్ రీసెర్చ్ అనే అంశంపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ యువతలోని సృజనాత్మకత, జిజ్ఞాస శక్తిని పరిశోధన వైపు మరలించడం అనేది దేశాభివృద్ధికి కీలక అంశమని వెల్లడించారు. కార్యక్రమంలో ఉపకులపతి పి.నాగభూషణ్ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించండి


కోలాటం చేస్తున్న విద్యార్థినులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు ఉన్నతంగా ఆలోచనలు చేయాలని ప్రిన్సిపల్ ఆర్వీ కృష్ణయ్య అన్నారు. స్థానిక ఆర్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంజినీరింగ్ ప్రవేశం పొందిన విద్యార్థులకు ఆహ్వాన వేడుకల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థులను గమనిస్తూ ఉండాలన్నారు. అనంతరం దసరా సంబరాలను నిర్వహించారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ, డీన్ శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి చేస్తా


మాట్లాడుతున్న కిలారి వెంకట రోశయ్య, నాయకులు

పొన్నూరు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నాయకుడు కిలారి వెంకటరోశయ్య పేర్కొన్నారు. స్థానిక సాంబశివనగర్‌లోని ప్రైవేటు భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపాలో కష్టపడి పనిచేసిన వారికి ఆదరణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి నాయకులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్తానని ప్రకటించారు. జనసేన పార్టీ ఏ బాధ్యత అప్పగించినా కష్టపడి పని చేస్తానని వెల్లడించారు.

అనుసంధానం మరిచారు..
అవస్థలు పడుతున్నారు

పెదకాకాని, న్యూస్‌టుడే: నంబూరు అలీరఫత్ కాలనీలో సీసీ రోడ్లకు అనుసంధానం పనులు చేయకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గత వైకాపా హయాంలో ఈ సీసీ రోడ్లు వేశారు. ప్రధాన రహదారికి కలిపే రోడ్లను అనుసంధానం చేయకపోవడంతో మురుగు కాలువల్లోంచి నడిచే పరిస్థితి ఏర్పడింది. రాత్రులు కొందరు ప్రమాదాల బారిన పడుతున్నారు. అప్పట్లో రోడ్లు వేసేందుకు ముందుకొచ్చిన గుత్తేదారు ఈ పనులు నిలిపేసి బిల్లులు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల అనుసంధానం పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


ప్రధాన రహదారికి అనుసంధానం చేయని సీసీ రోడ్డు


సామాజిక స్థలం వద్ద ఇలా..

భయంగా రాకపోకలు సాగిస్తున్నాం

గత వైకాపా హయాంలో మా కాలనీలో అసంపూర్తిగా రోడ్ల పనులు చేయడంతో మురుగు కాలువలోంచి భయంగా వెళుతున్నాం. మరొక దారి నుంచి ద్విచక్ర వాహనాల రాకపోకలను కాలనీ వాసులు సాగిస్తున్నారు. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదు. కూటమి ప్రభుత్వంలో ఆ పనులు పూర్తి చేస్తారని ఎదురు చూస్తున్నాం.

- శ్రీను, అలీరఫత్ కాలనీ

క్రేన్ ఢీ కొని గాయపడిన వృద్ధురాలి మృతి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: చెంచుపేటలో శుక్రవారం క్రేన్ ఢీ కొని తీవ్రంగా గాయపడి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సుల్తానాబాద్‌కు చెందిన హేమలీబాయి (80) మృతి చెందినట్లు త్రీ టౌన్ పోలీసులు శనివారం తెలిపారు.

25 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

పొన్నూరు, న్యూస్‌టుడే: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామీణ పోలీసులు కథనం ప్రకారం.. కొల్లూరు చెందిన వ్యాపారి గుంటూరు నగరంలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి వాహనంలో తరలిస్తున్నారు. జీబీసీ రహదారిలోని బాహ్మణకోడూరు అడ్డరోడ్డు వద్ద శనివారం పొన్నూరు గ్రామీణ ఎస్సై కిరణ్‌బాబు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో రేషన్ బియ్యంతో వెళ్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. వాహనంలోని 25 క్వింటాళ్ల రేషన్ బియాన్ని స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు బియ్యం వ్యాపారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

కొల్లిపర, న్యూస్‌టుడే: అక్రమ మద్యం తరలిస్తున్న ఇద్దర్ని అరెస్టు చేసినట్లు కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు శనివారం తెలిపారు. కొల్లిపరలోని ఆంధ్రవైన్స్‌లో పనిచేస్తున్న సూపర్‌వైజరు మంచికలపూడి ప్రదీప్, మున్నంగి మద్యం దుకాణం సేల్సుమెన్ సికినం విజయ్‌చంద్రపై కేసు నమోదు చేశామన్నారు. నిందితుల నుంచి 185 క్వార్టర్ల బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ పోతురాజు, పీసీ నాగబాబులను ఆయన అభినందించారు.

గుంటూరు తూర్పు

7న పాలస్తీనా సంఘీభావ దినం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా ఈ నెల 7న వామపక్షాల ఆధ్వర్యంలో పాలస్తీనా సంఘీభావ దినాన్ని జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం బ్రాడీపేటలోని సీపీఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు, అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించి ఈ నెల 7వ తేదీ నాటికి ఏడాది అవుతుందన్నారు. నాయకులు నాగేశ్వరరావు, నరసింహారావు, అప్పారావు, కోటేశ్వరరావు, అరుణకుమార్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా యూటీఎఫ్ క్రీడోత్సవం

నగరపాలకసంస్థ: యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా గుంటూరులో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడాపోటీలు శనివారం రెండో రోజు కొనసాగాయి. స్థానిక బృందావనగార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడా పోటీలు ప్రారంభించారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కేఎస్ ప్రసాద్ తెలిపారు. విజేతలకు ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు జె.సరోజ్‌కుమార్, ఎ.సి.కుమారి, రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్‌కుమార్, వి.లక్ష్మి, లక్ష్మీరాజా, రమణ, ప్రధానుల కమిటీ ఛైర్మన్ హనుమంతరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదిలక్ష్మి, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారులో సమస్యల తిష్ఠ



రైతు బజారు ఆవరణలో పేరుకుపోయిన వ్యర్థాలు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: రైతులు పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పూలు తదితర ఉత్పత్తులను నేరుగా విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజారులో సమస్యలు తిష్ఠ వేశాయి. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రైతు బజారులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో రైతులు, వ్యాపారులు, వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. నెలకు రూ.లక్షల్లో ఆదాయం వస్తున్నా సౌకర్యాలు మాత్రం నామమాత్రంగానే ఉన్నాయి.

దళారుల వ్యవస్థ రూపుమాపాలని..

2000లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఆర్టీసీ స్థలంలో రైతు బజారును ప్రారంభించింది. దళారుల వ్యవస్థను రూపుమాపాలన్న లక్ష్యంతో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎకరం స్థలంలో 126 దుకాణాల్లో పలు రకాల వ్యాపారాలు కొనసాగుతున్నాయి. కూరగాయలు, పూలు తదితర ఉత్పత్తుల విక్రయాలు సాగుతున్నాయి. గుంటూరు రూరల్‌తో పాటు మరో 10 మండలాల పరిధిలోని 14 గ్రామాల రైతులు ఇక్కడ తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు అవకాశం కల్పించారు. హోల్‌సేల్ పూలమార్కెట్ రైతుబజారులోనే కొనసాగుతోంది. పూలు విక్రయించే దుకాణాలు 50కి పైగా ఉన్నాయి. స్వయం సహాయక పొదుపు మహిళా సంఘాల ఆధ్వర్యంలో 11 దుకాణాలు కొనసాగుతున్నాయి. బియ్యం విక్రయ దుకాణం ఒకటి కొనసాగుతుండగా సంగం డెయిరీ ఉత్పత్తులను రెండు దుకాణాల్లో విక్రయిస్తున్నారు.

అవస్థలు పడుతున్న వ్యాపారులు, వినియోగదారులు

అద్దెల రూపంలో రూ.3 లక్షలు

దుకాణాలపై నెలకు అద్దెల రూపంలో రూ.3 లక్షల వరకు ఆదాయం వస్తుంది. దుకాణాల నుంచి అద్దెలు వసూలు చేస్తున్న అధికారులు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రైతుబజారు ప్రాంగణంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. నడవడానికి వీలులేకుండా ప్రవేశమార్గం, దుకాణాల ఎదుట అనధికార దుకాణాలు వెలిశాయి. దీంతో వినియోగదారులు నడవటానికి దారిలేక ఇబ్బంది పడుతున్నారు.



ప్రవేశమార్గంలో అడ్డుగా దుకాణాలు



వినియోగదారుల రాకపోకలకు అడ్డుగా నిలిపిన వాహనాలు

పార్కింగ్ స్థలం కరవు

రైతు బజారులోకి వచ్చిన వినియోగదారులు వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు నిర్దేశిత స్థలం కేటాయించలేదు. దీంతో వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలుపుతున్నారు. సంబంధిత అధికారులు రైతు బజారులో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు తగు చర్యలు తీసుకోవాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.

వెంకటస్వామి సేవలు వెలకట్టలేనివి

పట్నంబజారు, న్యూస్‌టుడే: కార్మికుల ఉన్నతికి గద్దెం వెంకటస్వామి ఎనలేని సేవలు అందించారని అసెంబ్లీ గవర్నమెంట్ ఫీడర్ సంఘం రాజారావు అన్నారు. పొంకర్లవారితోటలో ఓ కల్యాణ మండపంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి గద్దెం వెంకటస్వామి కాకా జయంతి నిర్వహించారు. కాకాకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని కోరారు.

నేడు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈనెల 6న తేదీ ఆదివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. గోరంట్లలోని పూలరామసేతు క్యాంపస్ సమీపంలో ఉన్న ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరంలో సేవలు అందిస్తామని తెలిపారు.

తాగునీరు అక్రమంగా తరలిస్తే చర్యలు

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో రిజర్వాయర్ల వద్ద తాగునీటి ట్యాంకర్లను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు సంస్థలు, నిర్మాణాలకు తరలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం ఆయన పెదపలకలూరురోడ్డు, జేకేసీ కాలేజీరోడ్డు, పట్టాభిపురం, విద్యానగర్, కేవీపీ కాలనీ, నల్లచెరువు రోడ్డు, రిజర్వాయర్ ప్రాంతాల్లో పర్యటించి రూపారి గోతుల మరమ్మతులు, తాగునీటి ట్యాంకర్ల సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రూపారి గోతులకు ప్యాచ్‌వర్కులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం బ్రాడీపేట 4వ లైన్‌లో రూపారి నిర్మాణ పనులు పరిశీలించి రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈఈ సుందర్రామిరెడ్డి, డీఈలు, పారిశుద్ధ్య విభాగం అధికారులు, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సావనీర్ ఆవిష్కరణ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర సదస్సు సావనీర్‌ను శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆవిష్కరించారు. పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని నాయకులు కోరారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ, అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, కార్యదర్శి లక్ష్మణరావు, నాయకులు శివాజీ, సాంబశివరావు, చిన్న పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ రక్షణ



ఎనర్జీ ప్లాంటు నమూనా తిలకిస్తున్న కృష్ణయ్య, పక్కన శ్రీనివాసులు, భార్గవతేజ

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: వ్యర్థాల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా చేపట్టినప్పుడే పర్యావరణ పరిరక్షణతో పాటు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య అన్నారు. గుంటూరు రూరల్ మండలం నాయుడుపేట జిందాల్ అర్బన్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ ప్లాంటును శనివారం జీఎంసీ కమిషనర్ శ్రీనివాసులు, జేసీ భార్గవతేజ, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు. జిందాల్ ఏపీ ప్రాజెక్ట్స్ ప్రెసిడెంట్ ఎం.వి.చారి ప్లాంటు గురించి వివరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వ్యర్థాల యాజమాన్యంతో చెత్త నిర్వహణ తేలికవడంతోపాటు విద్యుత్ ఉత్పత్తి అదనపు వనరుగా సాధ్యమౌతుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాజెక్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీఎంసీ ఈఈ కొండారెడ్డి, ఏపీ పీసీబీ జాయింట్ చీఫ్ ఇంజినీర్ రాజశేఖర్, జాయింట్ చీఫ్ మునిస్వామినాయుడు, గుంటూరు ఈఈ నజీనాబేగం పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో అటకెక్కిన ఆటోనగర్ అభివృద్ధి



అధికారులు, నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ పాలనలో ఆటోనగర్ అభివృద్ధి అటకెక్కిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ విమర్శించారు. ఆటోనగర్‌లో ఆయన శనివారం పర్యటించారు. అక్కడ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ.. ఆటోనగర్‌లో 25 కిలోమీటర్లు రోడ్లు వేయాల్సి ఉండగా కేవలం 10.50 కిలోమీటర్లు మాత్రమే రోడ్డు వేశారని తెలిపారు. ఇంకా 14.50 కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. డ్రెయిన్ల నిర్మాణం కూడా చేపట్టాల్సి ఉందని చెప్పారు. ఆటోనగర్‌ను మోడ్రన్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.

జీఎంసీలో భారీగా అంతర్గత బదిలీలు

నగరపాలక సంస్థ (గుంటూరు): నగరపాలక సంస్థలో పరిపాలన సౌలభ్యం, పనిసర్దుబాటులో భాగంగా ఉద్యోగులను భారీగా అంతర్గత బదిలీలు చేస్తూ శనివారం కమిషనర్ శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. దీర్ఘకాలికంగా ఒకే సీటులో కొనసాగుతున్న పలువురికి స్థానచలనం కలిగించారు. విభాగాల వారీగా సమర్థతను బట్టి విధులు కేటాయించారు. జె.సెక్షన్ సూపరింటెండెంట్ శివన్నారాయణను ఆర్‌వో-1గా, జి.సెక్షన్ సూపరింటెండెంట్ ఎండీ సాదిక్‌బాషా ఆర్‌వో-2గా, అకౌంటెంట్ రవికిరణ్‌రెడ్డిని ఆర్‌వో-4గా నియమించారు. ఆర్‌వో-4గా ఉన్న బాలాజీబాషాను ఉపాసెల్ పీవోగా, జీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం ఇన్‌ఛార్జి, సి.సెక్షన్ సూపరింటెండెంట్ పద్మనాభరావును ఎన్నికల విభాగానికి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎల్.పద్మను అకౌంటెంట్-2గా, కౌన్సిల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎండీఎస్ మదన్‌గోపాల్‌ను లీగల్ సెల్‌కు, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.పోలేశ్వరరావును ఎఫ్.సెక్షన్, విద్యావిభాగానికి బదిలీ చేశారు. ఎఫ్.సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావును అకౌంటెంట్-1గా నియమించగా ఆర్‌వో-1గా ఉన్న ఎస్ఎన్‌వీ మహేష్‌ను కమిషనర్ సీసీగా నియమించారు. వీరితోపాటు మరికొందరికి స్థాన చలనం కలిగించారు.

సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట



మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్లలో సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. శనివారం పోలీసు కార్యాలయంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలకు సంబంధించిన కేసుల ఛేదనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలీసుస్టేషన్లలో కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సైబర్ నేరాల దర్యాప్తులో నైపుణ్యం పెంపొందించుకుని ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. టెక్నికల్ అనాలసిస్ విభాగ సీఐ నాగమల్లేశ్వరరావు, ఐటీకోర్, సైబర్‌క్రైమ్ విభాగ నిపుణులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులపై దృష్టిసారించండి

గుంటూరు నేరవార్తలు: పోలీసు కార్యాలయంలో శనివారం జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, నేర రికార్డ్సు బ్యూరో విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎస్పీ సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. పెండింగ్ వారంట్లపై ప్రత్యేక దృష్టిపెట్టి వెంటనే జారీ చేయాలన్నారు. రౌడీషీటర్లు, కీలకమైన నేరాలకు సంబంధించిన కేసులు త్వరితగతిన విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీఐలు నాగమల్లేశ్వరరావు, నరసింహారావు, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పొన్నూరురోడ్డు: అన్నపూర్ణదేవిగా..



గంటలమ్మచెట్టువీధి: వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో..



పాతగుంటూరు పార్కు సెంటర్: అన్నపూర్ణదేవిగా..



మంగళదాస్‌నగర్‌లో అన్నపూర్ణాదేవిగా..



శివాలయంలో కాళికాదేవి..

అఖిలాండేశ్వరి.. అన్న ప్రసాదిని



లాంచెస్టర్‌రోడ్డు ఆలయంలో..



నాజ్‌కూడలిలో...

నగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు మూడవ రోజు శనివారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఆలయ నిర్వాహకులు అమ్మవారికి అన్నపూర్ణదేవి అలంకరణ చేశారు. పలు ప్రాంతాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.


\- పట్నంబజారు, నెహ్రూనగర్, న్యూస్‌టుడే



ఆర్టీసీ కాలనీలో కుంకుమపూజలు



ఏటుకూరురోడ్డులోని చండీదేవిగా వాసవీమాత



మెడికల్ కాంప్లెక్స్ వద్ద..



ఉమామహేశ్వరస్వామి ఆలయంలో



ఎన్టీఆర్ నగర్‌లో...



రాములవారి ఆలయం వీధిలో...



వేణుగోపాలస్వామి ఆలయంలో గజలక్ష్మీదేవిగా...

అత్తోటలో తెనాలి డబుల్‌హార్స్ అవుట్‌లెట్



డైరెక్టరు లక్ష్మీ శైలజకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సిబ్బంది

కొల్లిపర, న్యూస్‌టుడే: నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారుల హృదయాల్లో సముచిత స్థానం దక్కించుకున్నామని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ డైరెక్టర్ మునగాల లక్ష్మీ శైలజ అన్నారు. కొల్లిపర మండలం అత్తోట సమీపంలోని మహదేవ్‌డాల్ ఇండస్ట్రీస్ చేరువలో అవుట్ లెట్‌ను (చిల్లర అమ్మకం) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ విక్రయాల విజయాలకు ఇదొక మైలురాయిగా అభివర్ణించారు. కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

అభ్యుదయ కళాశాలలో దసరా ఉత్సవాలు



అమ్మవార్ల వేషధారణలో విద్యార్థినులు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక లక్ష్మీపురం 3వ లైన్‌లోని అభ్యుదయ మహిళా కళాశాలలో శనివారం ముందస్తు దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు బాలాత్రిపుర సుందరి, గాయత్రీదేవి, రాజరాజేశ్వరి, దుర్గా, లలితా, సరస్వతి, అన్నపూర్ణ, లక్ష్మీ, మహిషాసురమర్దని అవతారాలను ప్రదర్శించారు. కోలాటం, అమ్మవారి పూజలో కళాశాల యాజమాన్యం బీఎస్‌ఆర్‌కే ప్రసాద్, బి.రోహిణిదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి



మాట్లాడుతున్న పారా లక్ష్మయ్య, పక్కన ప్రిన్సిపల్ జోత్స్నకుమారి

నగరపాలక సంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: ఆధునిక ప్రపంచంలో మహిళలంతా విద్యావంతులైతేనే భారత దేశం ముందుకెళ్తోందని, విద్యార్థినులంతా ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ పారా లక్ష్మయ్య అన్నారు. శనివారం సాంబశివపేటలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో 'దీక్షారంబ్- 2024' వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతున్నారని చెప్పారు. అతిథి డాక్టర్ శాఖమూరి శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ.. డిగ్రీ అనంతరం విద్యార్థినులు ఆటోగ్రాఫ్ ఇచ్చే స్థాయికి రావాలన్నారు. సభకు ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్నకుమారి అధ్యక్షత వహించగా స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ డాక్టర్ కె.సుబ్బరత్నమ్మ, మల్లికార్జునరావు, డాక్టర్ పి.విజయలక్ష్మి, డాక్టర్ జి.అపర్ణసీతారామ్, గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాలువలో మృతదేహం

పట్నంబజారు, న్యూస్‌టుడే: నగరపాలకసంస్థ శానిటరీ సిబ్బంది కమ్యూనిస్టు బొమ్మల సెంటర్‌లో శనివారం కాలువపై ఉన్న బండరాళ్లను తొలగించి వ్యర్థాల తొలగింపు చర్యలు చేపట్టారు. మురుగుకాలువలో గుర్తు తెలియని మృతదేహం (37) ఉన్నట్లు గుర్తించి లాలాపేట పోలీసులకు సమాచారం అందించారు. లాలాపేట సీఐ శివప్రసాద్ ఆ ప్రాంతానికి చేరుకొని రుద్రా ట్రస్ట్ నిర్వాహకులతో మృతదేహాన్ని బయటకు తీయించారు. ప్రమాదవశాత్తు వ్యక్తి కాలువలో పడి మృతి చెందారా? లేక ఎవరైనా చంపి కాలువలో పడవేశారా అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లాలాపేట పోలీసులు తెలిపారు.

విద్యావ్యవస్థ బలోపేతం చేయాలి

నగరపాలకసంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులంతా సంఘటితం కావాలని ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు పిలుపునిచ్చారు. శనివారం నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్‌టీఏ) రాష్ట్ర కార్యవర్గం సమావేశం ఏపీ ఎన్జీవో హాల్‌లో జరిగింది. సభకు ఎన్‌టీఏ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అశోక్‌బాబు మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా వైకాపా ప్రభుత్వం విద్యావ్యవస్థను సర్వనాశనం చేసిందని విమర్శించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హైమారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం వచ్చిన వెంటనే మోసపూరిత జీపీఎస్‌ను ఆపివేయడం శుభపరిణామన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం.రెడ్డిరమేష్, ఆర్థిక కార్యదర్శి కె.శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు సీహెచ్ పద్మావతి, బి.వి.నాగేశ్వరరావు, బి.నరేంద్రకుమార్, వి.శారద, డి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అశోక్‌బాబు

తండ్రి మందలించాడని యువతి ఆత్మహత్య

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్‌లో ఎక్కువ మాట్లాడవద్దని తండ్రి మందలించారని శనివారం యువతి ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టాభిపురం ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు గుజ్జనగుండ్లకు చెందిన షేక్ సూఫియా(19) ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతోంది. సెల్‌ఫోన్ మాట్లాడే విషయంలో తండ్రి హుస్సేన్‌వలి కుమార్తె సూఫియాను శనివారం మందలించి సెల్‌ఫోన్ దాచి పెట్టి బయటకు వెళ్లారు. దీంతో మనస్తాపానికి గురైన కుమార్తె ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సోదరి ఇంటికి వచ్చి తలుపులు మూసి ఉండడంతో వెనుక వైపు వెళ్లి చూడగా అక్కడ ఫ్యాన్‌కు వేలాడుతూ ఉండడం గమనించి కేకలు వేసి చుట్టుపక్కల వారిని పిలిచింది. తలుపులు పగలగొట్టి సూఫియాను ప్రజా వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు గొలుసుల చోరీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఇంట్లో ఉన్న వృద్ధురాలిపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి ఆమె మెడలోని బంగారపు గొలుసులు చోరీ చేసిన ఘటన చౌత్రసెంటర్‌లో చోటు చేసుకుంది. లాలాపేట పోలీసుల కథనం ప్రకారం.. చౌత్రాసెంటర్‌కు చెందిన అయినవోలు రవీంద్ర అనే వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం గుర్తు తెలియని యువకుడు ఇంట్లోకి చొరబడి ఆమె ముఖంపై కొట్టి మెడలోని రెండు బంగారపు గొలుసులు లాక్కుని పరారయ్యాడు. వృద్ధురాలు తన మెడలోని 60 గ్రాముల బంగారపు గొలుసులు చోరీకి గురైనట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గుంటూరు పశ్చిమ

వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ రక్షణ

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: వ్యర్థాల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా చేపట్టినప్పుడే పర్యావరణ పరిరక్షణతోపాటు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ పి.కృష్ణయ్య అన్నారు. గుంటూరు రూరల్ మండలం నాయుడుపేట జిందాల్ అర్బన్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ ప్లాంటును శనివారం జీఎంసీ కమిషనర్ శ్రీనివాసులు, జేసీ భార్గవ తేజ, మున్సిపల్ కమిషనర్లు, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు. జిందాల్ ఏపీ ప్రాజెక్టు ప్రెసిడెంట్ ఎం.వి.చారి ప్లాంటు గురించి వివరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వ్యర్థాల యాజమాన్యంతో చెత్త నిర్వహణ తేలికవడంతోపాటు విద్యుత్ ఉత్పత్తి అదనపు వనరుగా సాధ్యమౌతుందన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాజెక్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీఎంసీ ఈఈ కొండారెడ్డి, ఏపీ పీసీబీ జాయింట్ చీఫ్ ఇంజినీర్ రాజశేఖర్, జాయింట్ చీఫ్ మునిస్వామినాయుడు, గుంటూరు ఈఈ నజీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

గుంటూరు వైద్యం: శ్రీవెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి అధినేత, ఆయుర్వేద నిపుణులు కొండా వెంకటేశ్వర్లు తెలిపారు. భాష్యం రామసేతు క్యాంపస్ వెనుక ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఈ ఆసుపత్రిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తారని పేర్కొన్నారు. అన్ని రకాల వ్యాధులకు మెరుగైన చికిత్స తమ ఆసుపత్రిలో లభిస్తుందని తెలిపారు.

ఆకట్టుకున్న అష్టావధానం



అష్టావధానం చేస్తున్న నల్లాన్ చక్రవర్తుల సాహిత్

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక సంపత్‌నగర్ శృంగేరీ శంకరమఠం శారదా పరమేశ్వరి దేవస్థానంలో శనివారం రాత్రి జరిగిన అష్టావధానం ఆకట్టుకుంది. యువ అవధాని నల్లాన్ చక్రవర్తుల సాహిత్ అవధానం చేశారు. సంచాలకుడిగా ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి వ్యవహరించగా.. ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి జస్టిస్ వైవీఎస్‌బీజీ పార్థసారథి పాల్గొన్నారు. పృచ్ఛకులుగా నిషిద్ధాక్షరి సూర్యదేవర రవికుమార్, సమస్యను పంతుల గాయత్రి, దత్తపది పోతరాజు, హైమానంద్, వర్ణన కంచిభొట్ల పణిరామలింగేశ్వరశర్మ, న్యస్తాక్షరి డాక్టర్ నారాయణం శేషుబాబు, ఆశువును డాక్టర్ నల్లాన్ చక్రవర్తుల సుధా మైథిలి, ఛందో భాషణను పంతుల తపస్వి, అప్రస్తుత ప్రసంగాన్ని ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ నిర్వహించారు. నిర్వాహకులు అతిథులను, పృచ్ఛకులను సత్కరించారు.

విజయవంతంగా 'కరోటిడ్ స్టెంటింగ్'



వివరాలు తెలుపుతున్న సౌమ్య, పక్కన నాగార్జున, హేమసుందర్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: శ్రేష్ఠ హాస్పిటల్స్ గుంటూరులో ఒకేసారి ద్వైపాక్షిక కరోటిడ్ స్టెంటింగ్ విధానాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, ఇంటర్వెన్షనల్ న్యూరోరేడియాలజిస్ట్ సౌమ్య తెలిపారు. గుజ్జనగుండ్ల ఆసుపత్రిలో శనివారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ 50 ఏళ్ల వ్యక్తి ఇటీవల కుడివైపు గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడని, కొన్ని గంటల్లోనే ఎడమవైపు గుండెపోటు వచ్చిందన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించగా ఇంటర్నల్ కెరోటిడ్ ఆర్టరీస్ రెండింటిలోనూ 90 శాతం కంటే ఎక్కువ పూడికలున్నాయన్నారు. ఒకేసారి ద్వైపాక్షిక స్టెంటింగ్‌ను నిర్వహించి రోగికి స్వాంతన చేకూర్చినట్లు తెలిపారు. ఆసుపత్రి ఎండీ నాగార్జున మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇటువంటి చికిత్స అందించడం ఇదే తొలిసారి అని తెలిపారు. అపారమైన అనుభవం ఉన్న వైద్యులు అందుబాటులో ఉన్నందున అత్యాధునిక చికిత్సలు రోగులకు అందుబాటులోకి తేగలుగుతున్నామన్నారు. వైద్యుల బృందాన్ని శ్రేష్ఠ హాస్పిటల్స్ ఫౌండర్, ఛైర్మన్ లక్ష్మణస్వామి ప్రత్యేకంగా అభినందించారు. క్యాథ్‌ల్యాబ్ డైరెక్టర్ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్ వద్ద దుకాణాల తొలగింపు

✤ వ్యాపారుల నిరసన



బైఠాయించిన చిరువ్యాపారులు



నడక దారిపై నిర్వహిస్తున్న దుకాణాలు తొలగిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది, పోలీసులు

నగరంపాలెం, న్యూస్‌టుడే

దశాబ్దాలుగా జీజీహెచ్ మిలీనియం బ్లాక్ ఎదురుగా కొనసాగిస్తున్న దుకాణదారులను నగరపాలక సంస్థ సిబ్బంది, కొత్తపేట, గుంటూరు తూర్పు ట్రాఫిక్ పోలీసులు శనివారం తొలగించారు. ఇక్కడ నడకదారిపై ఏళ్లుగా నిర్వహిస్తున్న వ్యాపార దుకాణాలను తొలగించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్.. కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా నగర పాలక సంస్థ, గుంటూరు తూర్పు ట్రాఫిక్ పోలీసుల సహకారంతో ఉదయం 10 గంటల సమయంలో నగర పాలక సంస్థ ఆక్రమణ నిర్మూలన దళంకు సిబ్బంది తమ వాహనాలతో జీజీహెచ్ వద్దకు చేరుకున్నారు. అప్పటికే అక్కడకు చేరుకున్న ది గుంటూరు ఫుట్‌పాత్, తోపుడు, వీధిబళ్ల చిరువ్యాపారుల సంఘం నాయకులు చేరుకొని తొలగింపును అడ్డుకున్నారు. దీంతో నగరపాలక సంస్థ సిబ్బంది కొత్తపేట, గుంటూరు తూర్పు ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్, సీఐ వీరయ్య, ట్రాఫిక్ డీఎస్పీ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా పోలీసులు భారీగా మోహరించి తొలగింపు చర్యలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పర్యవేక్షించారు. దుకాణదారులు, గుంటూరు ఫుట్‌పాత్, తోపుడు, వీధిబళ్ల చిరువ్యాపారుల సంఘం నాయకులు ఆగ్రహం చెంది జీజీహెచ్ సూపరింటెండెంట్, నగర పాలక సంస్థ కమిషనర్ డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించారు. సీఐ అశోక్‌కుమార్ ఆందోళనకారులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపచేశారు. బాధితులు మాట్లాడుతూ ఏళ్లుగా జీజీహెచ్ పరిసర ప్రాంతాల్లో జీవనోపాధికి ఇక్కడ టిఫిన్, టీ, ఇతర వ్యాపారులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కార్పొరేషన్ అధికారులు తొలగింపులు చేపట్టడం దారుణమన్నారు. జీజీహెచ్‌లో పారిశుద్ధ్యం అంతంత మాత్రంగానే ఉంటుంటే దృష్టి సారించని సూపరింటెండెంట్.. చిరువ్యాపారులపై ప్రతాపం చూపడమేంటని వారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తమ దుకాణాల తొలగింపు విషయంలో కోర్టుకు వెళ్తామని వారు హెచ్చరించారు.

అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండానే చర్యలు

జీజీహెచ్ ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తుల సంచారం అధికమయ్యింది. దీనికి కారణమైన ప్రధాన ద్వారం వద్ద నిర్వహిస్తున్న దుకాణాలను తొలగిస్తే ఆసుపత్రి పరిధిలో ఎలాంటి ఇబ్బంది ఉండదని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం తెలిపిన తర్వాతే అధికారుల ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ, పోలీసు సహకారంతో దుకాణాలను తొలగించాం. తొలగించిన దుకాణాలను తిరిగి ప్రారంభించకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యాపారులపై ఎలాంటి కక్షా లేదు. **- డాక్టర్ కిరణ్‌కుమార్, సూపరింటెండెంట్ జీజీహెచ్**

ఉద్యోగమేళా సద్వినియోగం చేసుకోవాలి

పట్టాభిపురం: లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్‌ఈ పాఠశాలలో ఆదివారం ఉదయం 9 నుంచి మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. శనివారం ఆమె తన క్యాంప్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ 30 సంస్థలకు చెందిన హెచ్‌ఆర్ ప్రతినిధులు అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. నిరుద్యోగ యువత తమ పేర్లను ముందుగా క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకొని విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైనా లేదా తప్పిన వారి నుంచి పీజీ చదివిన వారి వరకు అర్హులన్నారు. ఎటువంటి ప్రవేశ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

రివర్స్ టెండరింగ్‌తో దోచుకున్న వైకాపా నేతలు: డేగల

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గత అయిదేళ్ల జగన్ పాలనలో రివర్స్ టెండరింగ్‌తో వైకాపా నేతలు ప్రజల సొమ్ము ఇష్టం వచ్చిన విధంగా దోచుకొని దాచుకున్నారని తెదేపా నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆరోపించారు. శనివారం ఆయన ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ అయిదేళ్ల జగన్ పాలనలో ఏమి ఒరగబెట్టారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగకపోగా 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ప్రకృతి సంపదను, పంచభూతాలను దోచుకున్నారని, గుడి, బడి, భూమి, నీరు, మట్టి, వైద్యం, మద్యం ఇలా దేనినీ వదల్లేదని ప్రభాకర్ ఆరోపించారు. గత వైకాపా పాలనలో ఉద్యోగాలకు జీతాలు, వృద్ధులకు పింఛన్లు ఇవ్వలేదని, రోడ్లకు కనీసం మరమ్మతులు నిర్వహించ లేదని, ఒక్క పరిశ్రమ తీసుకురాలేదన్నారు. తెదేపా కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ల సొమ్ము, ఉద్యోగుల అందరికీ వేతనాలు ఇస్తున్నామని ప్రభాకర్ తెలిపారు.

అలరించిన భక్తిమాల గీతాలాపన

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదిక మీద శనివారం రాత్రి జరిగిన భక్తిమాల గీతాలాపన ప్రేక్షకులను అలరించింది. యిమ్మడి అంజనీదేవి బృందం అమ్మవారిపై పలు కీర్తనలు ఆలపించారు. పాలపర్తి ఆంజనేయులు(వయోలిన్), బాలాజీ(తబలా) వాద్య సహకారం అందించారు. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షుడు మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అత్తోటలో తెనాలి డబుల్‌హార్స్ అవుట్‌లెట్



డైరెక్టరు లక్ష్మీ శైలజకు పుష్పగుచ్ఛం ఇస్తున్న సిబ్బంది

కొల్లిపర, న్యూస్‌టుడే: నాణ్యతా ప్రమాణాలతో వినియోగదారుల హృదయాల్లో సముచిత స్థానం దక్కించుకున్నామని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ డైరెక్టర్ మునగాల లక్ష్మీ శైలజ అన్నారు. కొల్లిపర మండలం అత్తోట సమీపంలోని మహదేవ్‌డాల్ ఇండస్ట్రీస్ చేరువలో అవుట్ లెట్‌ను (చిల్లర అమ్మకం) శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ విక్రయాల విజయాలకు ఇదొక మైలురాయిగా అభివర్ణించారు. కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను అందరికీ అందుబాటులో ఉండేలా సరళమైన విధానం రూపొందించిందని, అలా కాకుండా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీన రెండు లారీలు, మూడు ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని జరిమానా విధించినట్లు తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

కుష్ఠు.. క్షయ వ్యాధుల నివారణపై శిక్షణ

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిని గుర్తించడం ఆలస్యం చేస్తే బాధితులు వైకల్యం బారిన పడే ప్రమాదం ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి సూచించారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో శనివారం లెప్రసీ, క్షయ వ్యాధుల నియంత్రణ, నివారణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ నేటికీ ఈ రెండు వ్యాధులు జిల్లాలో విస్తరిస్తూనే ఉన్నాయన్నారు. సర్వేలో ఏటా కొత్త కేసులు జిల్లాలో నమోదవుతూనే ఉన్నాయన్నారు. అందువల్ల ఈ వ్యాధులను గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో పరీక్షలు చేయాలన్నారు. ఎన్‌సీడీ నోడల్ అధికారి శ్రావణబాబు, డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నపూర్ణ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి శ్రీనివాసులు, డీఐవో లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణేశ్వరీ పాహిమాం



లక్ష్మీపురం 3వలైన్: అభ్యుదయ మహిళా కళాశాలలో అమ్మవార్ల వేషధారణలో విద్యార్థినులు



పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో..



జీకేఆర్ పాఠశాలలో నవదుర్గల వేషధారణలో..



వికాస్‌నగర్: శిర్డీసాయి మందిరంలో ..

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయాల్లోను, కమిటీల ఆధ్వర్యంలోను ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం అమ్మవారు కొన్నిచోట్ల అన్నపూర్ణాదేవిగా, లలితా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు.

- న్యూస్‌టుడే బృందం



కొరిటపాడు కోదండరామాలయంలో..



ఏటీ అగ్రహారంలో..



చుట్టగుంట పోలేరమ్మ టెంపుల్



సీతారాంనగర్ సీతారామస్వామి దేవస్థానంలో



గాయత్రి దత్తసాయి ఆలయంలో..



స్థానిక గోరంట్ల ఆఫీసర్స్ కాలనీ గాయత్రీ గౌతమ ఋషి పీఠంలో..



బీఆర్ గార్డెన్స్‌లో కామాక్షిదేవి అలంకారం



మల్లారెడ్డినగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో..



ఎస్వీఎన్ కాలనీ: వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



పట్టాభిపురం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో..

జీఎంసీలో భారీగా అంతర్గత బదిలీలు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: నగరపాలక సంస్థలో పరిపాలన సౌలభ్యం, పనిసర్దుబాటులో భాగంగా ఉద్యోగులను భారీగా అంతర్గత బదిలీలు చేస్తూ శనివారం కమిషనర్ శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. దీర్ఘకాలికంగా ఒకే సీటులో కొనసాగుతున్న పలువురికి స్థాన చలనం కలిగించారు. విభాగాల వారీగా సమర్థతను బట్టి విధులు కేటాయించారు. జె.సెక్షన్ సూపరింటెండెంట్ శివన్నారాయణను ఆర్వో-1గా, జి.సెక్షన్ సూపరింటెండెంట్ ఎండీ సాధిక్‌బాషా ఆర్వో-2గా, అకౌంటెంట్ రవికిరణ్‌రెడ్డిని ఆర్వో-4గా నియమించారు. ఆర్వో-4గా ఉన్న బాలాజీబాషాను ఉపాసెల్ పీవోగా, జీఎస్‌డబ్ల్యూఎస్ విభాగం ఇన్‌ఛార్జిగా, సి.సెక్షన్ సూపరింటెండెంట్ పద్మనాభరావును ఎన్నికల విభాగానికి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎల్.పద్మను అకౌంటెంట్-2గా, కౌన్సిల్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎంవీవీఎస్ మదన్‌గోపాల్‌ను లీగల్ సెల్‌కు, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ ఎం.పోలేశ్వరరావును ఎఫ్.సెక్షన్, విద్యావిభాగానికి బదిలీ చేశారు. ఎఫ్.సెక్షన్ సూపరింటెండెంట్ నగ్రుత్‌కుమార్‌ను అకౌంటెంట్- 1గా నియమించగా ఆర్ఐ- 1గా ఉన్న ఎన్ఎన్‌వీ మహేష్‌చంద్‌ను కమిషనర్ సీసీగా నియమించారు. వీరితోపాటు మరికొందరికి స్థాన చలనం కలిగించారు.

13న గుంటూరులో 'ఇండియా పోస్ట్ రన్'

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే : జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 13న ఉదయం గుంటూరులో ఇండియా పోస్ట్ రన్-2024 నిర్వహిస్తున్నట్లు గుంటూరు డివిజన్ సూపరింటెండెంట్ యల్లమందయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ హాజరవుతున్నట్లు తెలిపారు. 3కే పరుగు 1.5కి.మీ, 5కే పరుగు 2.5కి.మీ, 10కే పరుగు 5కి.మీ. విభాగాల్లో ఈ పరుగు పోటీ జరుగుతుందన్నారు. 25 ఏళ్లలోపు, 25 నుంచి 40 ఏళ్లు, 40 ఏళ్లపై బడిన వారు https:///indiapostrunap.iq301.comఅనే లింక్ ద్వారా పేర్ల నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయా విభాగాల్లో గెలిచిన వారికి రూ.2.40లక్షల వరకు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.

విచారణ కేంద్రం వద్ద పైపులైన్ లీకేజీ

గుంటూరు రైల్వే: గుంటూరు రైల్వే స్టేషన్‌లోని విచారణ కేంద్రం వద్ద పైపు నుంచి నీరు కారుతుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పైఅంతస్తు నుంచి వేసిన పైపు నుంచి నీరు బయటకి వసోంది. దీంతో అక్కడకి హడావుడిగా రైళ్ల సమాచారం తెలుసుకునేందుకు వస్తున్నవారు ఆ నీరులో జారి కిందపడుతున్నట్లు తెలుపుతున్నారు. శనివారం ఓ ప్రయాణికుడు అక్కడ జారిపడడం గమనార్హం. అధికారులు ముందుగా కనీస సదుపాయాలపై దృష్టి పెట్టాలని పలువురు సూచిస్తున్నారు. ఇటీవలే విధుల్లో ఉన్న టీసీల టేబుల్ వద్ద పైకప్పు నుంచి పెచ్చులూడి పడిన విషయం విదితమే.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందజేయాల్సిన బాధ్యత అధికారులు, పాలకవర్గాలపై ఉందని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం రీసోర్స్‌పర్సన్ బొంతా సుబ్బారావు అన్నారు. గత మూడు రోజులుగా జిల్లాపరిషత్తు సమావేశం మందిరంలో జరుగుతున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. జిల్లా శిక్షణ కేంద్రం మేనేజర్ కె.నాగేశ్వరరావు, డీసీ పద్మారాణి, మోహనరావు, ఎంపీడీవోలు, ఈవోఆర్‌డీలు, డీఎల్‌పీవోలు పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని యువతి ఆత్మహత్య

పట్టాభిపురం, న్యూస్‌టుడే: సెల్‌ఫోన్‌లో ఎక్కువ మాట్లాడ వద్దని తండ్రి మందలించాడని శనివారం యువతి ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టాభిపురం ఠాణాలో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు గుజ్జనగుండ్లకు చెందిన షేక్ సూఫియా(19) ఆర్వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతోంది. సెల్‌ఫోన్ మాట్లాడే విషయంలో తండ్రి హుస్సేన్‌వలి కుమార్తె సూఫియాను శనివారం మందలించి సెల్‌ఫోన్ దాచి పెట్టి బయటకు వెళ్లారు. దీంతో మనస్తాపానికి గురైన కుమార్తె ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సోదరి ఇంటికి వచ్చి తలుపులు మూసి ఉండడంతో వెనుక వైపు వెళ్లి చూడగా అక్కడ ఫ్యాన్‌కు వేలాడుతూ ఉండడం గమనించి కేకలు వేసి చుట్టుపక్కల వారిని పిలిచింది. తలుపులు పగలగొట్టి సూఫియాను ప్రజా వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పాత నేరస్థుల అరెస్ట్.. రిమాండ్

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : రైల్లో ప్రయాణికుల వద్ద బంగారు ఆభరణాలు చోరీ చేసిన కేసులో తప్పించుకు తిరుగుతున్న ఇద్దరు పాత నేరస్థులను శనివారం రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం జిల్లాకు చెందిన జి.భార్గవరెడ్డి, గుంటూరు జిల్లాకు చెందిన పసుపులేటి చిన్న శేషయ్య విజయవాడ రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు వారి బ్యాగులు తనిఖీ చేశారు. భార్గవరెడ్డి దగ్గర రూ.80 వేల విలువైన 40 గ్రాముల బంగారు గొలుసు, చిన్న శేషయ్య వద్ద 24 గ్రాముల ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. బంగారం నగలు మొత్తం విలువ సుమారు రూ.3.20 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రైల్వే కోర్టులో హాజరుపరగా న్యాయమూర్తి రిమాండు విధించారు. విజయవాడ రైల్వే ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్ ఉత్తర్వుల మేరకు రైల్వే డీఎస్పీ రత్నరాజు పర్యవేక్షణలో జీఆర్పీ సీఐ జె.వి.రమణ, ఆర్పీఎఫ్ సీఐ ఫతే అలీ ఆధ్వర్యంలో నిందితులను పట్టుకున్నారు.

ఉత్సాహంగా యూటీఎఫ్ క్రీడోత్సవం

నగరపాలకసంస్థ: యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా గుంటూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు శనివారం రెండో రోజు కొనసాగాయి. స్థానిక బృందావన్‌గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియంలో క్రీడా పోటీలు నిర్వహించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కేఎస్ ప్రసాద్ తెలిపారు. క్రికెట్, జావెలిన్ త్రో, షటిల్ డబుల్స్, షాట్‌పుట్, నడక, పరుగు పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. విజేతలకు ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

సీఎస్ఆర్ఐ నిధులతో వైద్య పరికరాలు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: సీఎస్ఆర్ఐ నిధులతో రోగులకు ఉపయోగపడే కీలక సీటీ స్కాన్, రక్త వర్గీకరణ, అల్ట్రాసౌండ్ వైద్య పరికరాలు, అడ్వాన్స్‌డ్ అంబులెన్స్, మహాప్రస్థానం వాహనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. తెనాలి జిల్లా ఆసుపత్రిలోని తల్లీపిల్లల విభాగ భవనంలోని సమావేశం హాలులో శనివార జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వీటిని ప్రభుత్వం నుంచి అందించాలని చేసే ప్రయత్నాన్ని కూడా కొనసాగించాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. కమిటీ సభ్యులుగా ఆసుపత్రి అభివృద్ధికి సాయం అందించే వారిని నియమించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆసుపత్రి భవనాల మరమ్మతులకు రూ. కోటి నిధులు తెస్తానని పేర్కొన్నారు. ఆసుపత్రిలో కొన్ని విభాగాలను ప్రైవేటు వైద్యులు దత్తత చేసుకోడానికి ముందుకొచ్చారని తెలిపారు. వైద్యులు నిర్ణీత సమయం వరకు విధుల్లో ఉండాలని కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ కర్త మజీదా బేగం, సూపరింటెండెంట్ సౌభాగ్య వాణి, సభ్యులు డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, ఐఎంఏ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సబ్‌కలెక్టర్ సంజన, ఏపీవీవీపీ విశ్రాంత సహాయ కమిషనర్ సుజాత, ఆర్ఎంవో మల్లికార్జునరావు, కమిషనర్ శేషన్న, ఏపీఎంఐడీసీ ఈఈ రమణ, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి పాల్గొన్నారు.



రోగితో మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి మనోహర్

జగన్నాథ దుర్గమ్మకు హంసపీఠం బహూకరణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు గుంటూరుకు చెందిన చేబ్రోలు రాజకుమారి 6 కిలోల బరువున్న వెండి హంసపీఠాన్ని శనివారం అందజేశారు. అమ్మవారి మూల విరాట్ వద్ద హంసపీఠాన్ని ఉంచి పూజ చేసిన అనంతరం దానిని వైదిక కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టుబోర్డు మాజీ సభ్యుడు పద్మశేఖర్ పాల్గొన్నారు.



వెండి హంస పీఠాన్ని అందజేస్తున్న దాత రాజకుమారి కుటుంబం

మహిళల సమస్యలపై న్యాయ విజ్ఞాన సదస్సు

తుళ్లూరు, న్యూస్‌టుడే : వార్షిక ఆదాయం రూ.3 లక్షల లోపు ఉన్న పేదలకు ప్రభుత్వం ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసి న్యాయ సహాయం అందిస్తుందని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. బబిత తెలిపారు. శనివారం స్థానిక ఎండీవో కార్యాలయంలో మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. దీనికి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పార్థసారథి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.లీలావతి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, న్యాయ పర్యవసానాలను వివరించారు. స్త్రీలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు ఉంటుందని వివరించారు. తుళ్లూరు ఎంపీడీవో కానూరి శిల్ప, తహసీల్దార్ జి.సుజాత, డ్వాక్రా మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బబిత, పార్థసారథి, లీలావతి

వైకాపా హయాంలో చేతివృత్తిదారులకు అన్యాయం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: చేతి వృత్తిదారులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలతో మభ్యపెడుతున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక కొత్తపేటలోని సీపీఐ కార్యాలయంలో శనివారం చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంతో కార్పొరేట్ చేతుల్లో చాలీచాలని కూలీతో అతి దుర్భరమైన జీవితాలను చేతివృత్తిదారులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతివృత్తిదారులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో 56 చేతివృత్తులు, కులవృత్తుల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేతివృత్తిదారులను ఆదుకోవటానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు లింగయ్య, జంగాల అజయ్‌కుమార్, కన్నయ్య, బాలాజీ, పోతులయ్య, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు, వేదికపై రామాంజనేయులు, లింగయ్య

7న వినికిడి పరీక్షలు

గుంటూరు వైద్యం: వినికిడి లోపం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ఈనెల 7న తేదీన సర్వజనాసుపత్రి బైక్ కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి తెలిపారు. హాజరయ్యేవారు ఆధార్, రేషన్‌కార్డు ప్రతులు, సదరమ్ సర్టిఫికెట్, ఈఎన్‌టీ వైద్యులు సూచించిన వివరాలు, ఫొటోలు రెండు తీసుకుని రావాలని పేర్కొన్నారు. దివ్య దయాళ్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో అర్హులకు వినికిడి పరికరాలు అందజేయనున్నట్లు తెలిపారు.

గుంటూరు మీదుగా ప్రత్యేక రైలు

గుంటూరు రైల్వే: ప్రయాణికుల సౌకర్యార్థం గుంటూరు మీదుగా ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఈ రైలు(07071) ఈ నెల 6న తేదీన కాకినాడలో 21.00 గంటలకు బయలుదేరి విజయవాడ, గుంటూరు మీదుగా సికింద్రాబాద్ మరుసటిరోజు 8.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07072) ఈనెల 7న తేదీన సికింద్రాబాద్‌లో 18.50 గంటలకు ప్రారంభమై గుంటూరు, విజయవాడ మీదుగా మరుసటిరోజు కాకినాడ 7.30 గంటలకు వెళ్తుంది.

సాంఘిక సంక్షేమశాఖ డీడీపై విచారణకు ఆదేశం

జిల్లాపరిషత్తు(గుంటూరు): జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉప సంచాలకుల డి.మధుసూదన్‌రావుపై విధి నిర్వహణలో వచ్చిన ఆరోపణల గురించి విచారణకు ఆదేశిస్తూ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. మధుసూదన్‌రావుపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఏఎస్‌డబ్ల్యూ జిల్లా కార్యదర్శి బి.నాసర్‌జీ గత జులై 16న రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి ఆదేశాల మేరకు.. డీడీపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని డీఆర్వో పెద్ది రోజాను కలెక్టర్ ఆదేశించారు. విచారణకు హాజరై వివరాలు సమర్పించాలని ఫిర్యాదుదారు నాసర్‌జీకి కలెక్టరేట్ అధికారులు శనివారం లేఖ పంపారు.

రైలు పట్టాలపై టైర్లు లేని టిప్పర్ లారీ



ఇదేంటి రోడ్డు మీద వెళ్లాల్సిన టిప్పర్ లారీ రైలు పట్టాలపై ప్రయాణించడం ఏంటని ఆశ్చర్యపోతున్నారా! మీరు చూస్తున్నది నిజమే. నూతనంగా నిర్మించే రైల్వేలైన్ పనుల్లో వేగవంతం జరగాలంటే ఇది పట్టాలెక్కాల్సిందే. పట్టాల మధ్య ఈ లారీ తీసుకువచ్చి కంకరను పోసి కుదురు ముందుకు వెళ్తుంది. ఈ టైర్లు లేని లారీ విజయవాడ సమీపంలోని కొలనుకొండ వద్ద దర్శనమిచ్చింది. - **ఈనాడు, అమరావతి**

స్వర్ణకార సంఘ జిల్లా అధ్యక్షుడిగా మహేష్

మంగళగిరి, న్యూస్‌టుడే : స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా మంగళగిరికి చెందిన పార్లెపల్లి మహేష్ ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ శనివారం తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా కలిసి స్వర్ణకారుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి వివరించనున్నట్లు ఆయన చెప్పారు.

9 నుంచి మంగళగిరిలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

మంగళగిరి, న్యూస్‌టుడే : రాష్ట్ర మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ సహకారంతో ఈ నెల 9 నుంచి 12 వరకు 'ప్రైడ్ ఆఫ్ మంగళగిరి' పేరుతో రాష్ట్రస్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం ఇందుకు సంబంధించిన గోడప్రతులను స్థానిక డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్‌లో తెదేపా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ పార్థసారథి తదితరులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరుకానున్నారని చెప్పారు. పురుషులు, మహిళల వేర్వేరుగా జరిగే పోటీల్లో ప్రథమ రూ.75వేలు, ద్వితీయ రూ.50వేలు నగదు బహుమతులను అందజేస్తారన్నారు.

విద్యార్థినిపై అఘాయిత్యం

పోలీసునంటూ బెదిరించిన దుండగుడు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీసునంటూ బెదిరించి దుండగుడు విద్యార్థినిపై అత్యాచారం చేశాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ఓ విద్యార్థిని గుంటూరు నగరంలోని ప్రైవేటు వసతిగృహంలో ఉంటూ సమీపంలోని ఓ కళాశాలలో బీఫార్మసీ తృతీయ సంవత్సరం చదువుతోంది. ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో పాతగుంటూరుకు చెందిన ఓ యువకుడితో పరిచయం ఏర్పడింది. ప్రేమికుల వలె వారి మధ్య సాన్నిహిత్యం పెరగడంతో కొద్ది రోజుల నుంచి నెహ్రూనగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఈ క్రమంలో ఈ నెల 4వ తేదీ రాత్రి (శుక్రవారం) వేకువజామున 3 గంటల ప్రాంతంలో వారిద్దరూ ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీ తాగి తిరిగి ద్విచక్రవాహనంపై వస్తున్నారు. కొత్తపేట బోసుబొమ్మ కూడలి వద్ద ఓ వ్యక్తి వారిని ఆపి తాను పోలీసునని చెప్పాడు. ఈ సమయంలో ఇద్దరు ఎక్కడి నుంచి వస్తున్నారని వివరాలు అడిగి కొంతసేపు ఇబ్బందులకు గురిచేశాడు. వాళ్లు చెబుతున్న విషయాలు నిజమా? కాదా? అని విచారించి నిర్ధారించుకుంటానని చెప్పాడు. వాళ్లు ఉంటున్న ఇల్లు చూపించమని, ఆ యువతిని తన ద్విచక్రవాహనంపై ఎక్కించుకున్నాడు. వాళ్ల వెనక వస్తున్న యువకుడి ద్విచక్ర వాహనం పెట్రోల్ అయిపోవడంతో ఆగిపోయింది. అదే సమయంలో యువతిని బుచ్చయ్యతోటలోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో అత్యాచారానికి పాల్పడి బెదిరించి వెళ్లిపోయాడు. కొత్తపేట సీఐ వీరయ్య 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ యువతిపై అత్యాచారానికి పాల్పడినట్లు శనివారం ఫిర్యాదు అందిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

7న తెనాలిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కలెక్టరేట్(గుంటూరు): తెనాలి నియోజకవర్గం పరిధిలో 7వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం రెండు వారాలకు ఒకసారి నియోజకవర్గ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆ మేరకు 7వ తేదీన తెనాలి కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

బ్రాయిలర్ ధరలు



(శనివారం కిలో రూ.ల్లో)

నెల్లూరు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 123, లైవ్ ధర - 145, లెస్ స్కిన్ - 210, విత్ స్కిన్ - 239.

కృష్ణా జిల్లా: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 లైవ్ ధర 142 డ్రెస్డ్ విత్ స్కిన్ - 206, స్కిన్‌లెస్ - 234.

ఉభయగోదావరి ట్రేడర్స్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్ట్ ధర - 128, 138, 148 డ్రెస్డ్ విత్ స్కిన్ - 240 స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఫారమ్ వద్ద 100 గుడ్లు ధర రూ. 555 (రవాణా & పరిశ్రమల ఖర్చులు అదనం) * నెక్ విజయవాడ.

ఈనాడు సినిమా

ముంబయిలో వార్ 2 సన్నాహాలు


ఎన్టీఆర్

‘దేవర’ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. ఇప్పుడీ ఉత్సాహంతోనే ‘వార్ 2’ కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. ఆయన.. హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం తారక్‌పై ఇప్పటికే ఓ షెడ్యూల్‌ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మళ్లీ ఈ చిత్ర సెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ నెల మూడో వారం నుంచి తారక్ రంగంలోకి దిగనున్నట్లు బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. దీని కోసం ముంబయిలోనే ఓ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని, అందులోనే ఎన్టీఆర్ - హృతిక్‌లపై ఓ పాట తెరకెక్కిస్తారని ప్రచారం సాగుతోంది. నవంబరు నుంచి మళ్లీ యాక్షన్ షెడ్యూల్ ప్రారంభించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

‘దేవర 2’ ఎప్పుడంటే..

దేవర: పార్ట్ 1’కు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో రెండో భాగంపై అంచనాలు రెట్టింపవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ‘దేవర: పార్ట్ 2’ ఎప్పుడు మొదలవుతుందన్న అంశంపై ఎన్టీఆర్ స్పందించారు. “దేవర 1’ చిత్రీకరణ సమయంలోనే పార్ట్2 లోని కొన్ని సన్నివేశాలు షూట్ చేశాం. ‘దేవర’ తొలి భాగం విజయం సాధించడంతో మాపై బాధ్యత పెరిగింది. ఈ చిత్రం కంటే సీక్వెల్ ఇంకా బాగుంటుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ సిద్ధమైంది. దానికి మెరుగులు దిద్దాలి. ఈ చిత్రం కోసం కొరటాల శివ ఎంతో కష్టపడ్డారు. అందుకే తనని ఓ నెలన్నర పాటు విశ్రాంతి తీసుకోమని చెప్పా” అన్నారు ఎన్టీఆర్.

ప్రేమ నిజమైనా.. బాధే ఎక్కువ!
మరిన్ని విశేషాలు
https://epaper.eenadu.netలో

కంగనా రనౌత్ త్రిపాత్రాభినయం?


కంగనా రనౌత్

‘తను వెడ్స్ మను’.. బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని చిత్రమిది. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో కంగనా రనౌత్, ఆర్.మాధవన్ జంటగా కనిపించి తను, మను పాత్రల్లో చేసిన సందడి ప్రేక్షకులను మెప్పించింది. ఆనంద్ ఎల్ రాయ్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన ‘తను వెడ్స్ మను రిటర్న్స్’ మంచి విజయాన్ని అందుకుంది. ఇటీవలే ఈ సిరీస్‌లో ‘తను వెడ్స్ మను 3’ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు దర్శకుడు. తాజాగా దీని గురించి ఓ ఆసక్తికర విషయం బయటికొచ్చింది. ఈ రాబోయే చిత్రంలో కంగన త్రిపాత్రాభినయం చేయబోతున్నట్లు సమాచారం. “కంగన తొలిసారి తన కెరీర్‌లో మూడు భిన్నమైన పాత్రల్లో కనిపించడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారు. ప్రస్తుతం దర్శకుడు స్క్రిప్ట్‌ను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ మూడో భాగాన్ని మరింత వినోదాత్మకంగా తీర్చిదిద్దుతున్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార”ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

మనిషిలో ఆశ సావనంతవరకూ నా యూపారానికి సావుండదు


వరుణ్ తేజ్

“మనకి ఏది అవసరమో అదే ధర్మం” అంటున్నారు వరుణ్ తేజ్. ఇప్పుడాయన హీరోగా కరుణ కుమార్ తెరకెక్కిస్తున్న చిత్రం ‘మట్కా’. రజనీ తాళ్లూరి, విజేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి కథానాయికలు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం విజయవాడలో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రంలో వరుణ్ నాలుగు కోణాల్లో సాగే పాత్రలో అలరించారు. “విశాఖపట్నం అంటే ఒకటి సముద్రం గుర్తుకు రావాలి.. లేదా ఈ వాసు గుర్తుకు రావాలి”, “మనిషిలో ఆశ సావనంత వరకు నా యూపారానికి సావుండదు” అంటూ టీజర్‌లో వరుణ్ పలికిన సంభాషణలు ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి. ఈ సందర్భంగా హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ.. “ఏ సినిమాకైనా విడుదలైన తొలి రోజు విజయవాడలో హిట్ టాక్ వస్తే.. అది ఘన విజయం ఖాయం. నన్ను చాలా మంది ‘గద్దలకొండ గణేష్’ లాంటి చిత్రాలు మళ్లీ చేయట్లేదేంటని అడుగుతుంటారు. నా నుంచి అలాంటి సినిమా ఎదురు చూస్తున్న వాళ్ల కోసమే ఈ ‘మట్కా” అన్నారు. – న్యూస్‌టుడే, విజయవాడ(గాంధీనగర్)

ప్రేమతో చేసినా.. తప్పు తప్పే!


సుధీర్‌బాబు, ఆర్ణ


“నా కోసం చేస్తే తప్పు. కానీ, ఇది నాన్న కోసం తప్పదు” అంటున్నారు సుధీర్‌బాబు. ఆయన హీరోగా అభిలాష్ రెడ్డి కంకర తెరకెక్కించిన చిత్రం ‘మా నాన్న సూపర్ హీరో’. సునీల్ బలుసు నిర్మించారు. ఆర్ణ కథానాయిక. సాయిచంద్, సాయాజీ షిండే, రాజు సుందరం ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 11న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే హీరో మహేశ్‌బాబు శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇది తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో సాగే కథ. “కళ్లజోడు పెట్టుకుంటే ప్రపంచం మారిపోదు. ప్రేమతో చేసినంత మాత్రాన తప్పు తప్పు కాకుండా పోదు” లాంటి సంభాషణలు మనసుల్ని హత్తుకునేలా ఉన్నాయి.

‘ఖడ్గం’లాంటి చిత్రాన్ని మళ్లీ తీయలేం: శ్రీకాంత్


కృష్ణవంశీ, శ్రీకాంత్

“ఎన్ని తరాలు మారినా సరే దేశభక్తి చిత్రాలన్నింటిలో ‘ఖడ్గం’ గొప్ప చిత్రంగా ఉంటుంద”న్నారు నటుడు శ్రీకాంత్. ఆయన.. రవితేజ, ప్రకాశ్‌రాజ్ ప్రధాన పాత్రల్లో కృష్ణవంశీ తెరకెక్కించిన విజయవంతమైన సినిమా ‘ఖడ్గం’. ఇది ఈ నెల 18న రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నటుడు శ్రీకాంత్ మాట్లాడుతూ.. “నేను చేసిన చిత్రాల్లో అత్యుత్తమమైన సినిమా ఇది. చాలా మంది నన్ను ‘ఖడ్గం’ లాంటి చిత్రం చేయమని అడుగుతుంటారు. కానీ, ఇలాంటి సినిమాని ఇప్పుడు మళ్లీ తీయలేం. ఎందుకంటే ఇదొక మాస్టర్‌పీస్. నిజానికి ఇది మళ్లీ ప్రేక్షకుల ముందుకొస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది” అన్నారు. “భారతీయ జెండా ఒక ‘ఖడ్గం’ అనే ఉద్దేశంతో ఈ సినిమాకి ఆ పేరు పెట్టాం” అన్నారు దర్శకుడు కృష్ణవంశీ. ఈ కార్యక్రమంలో శివాజీ రాజా, షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఓ ‘అభిమాని’ కథ


కె.రాఘవేంద్రరావు

‘అభిమాని’గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు సురేశ్ కొండేటి. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రాంబాబు దోమకొండ తెరకెక్కించారు. ఎస్కే రెహ్మాన్, కంద సాంబ శివరావు నిర్మించారు. అక్సాఖాన్ కథానాయిక. ఇది త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు కె.రాఘవేంద్రరావు శనివారం ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. “నేను గతంలో కొన్ని చిత్రాల్లో నటించా. అవన్నీ ఒకెత్తు.. ఈ సినిమా మరొకెత్తు. దీంట్లో నాది ప్రధాన పాత్ర. నటుడిగా నేను మరో స్థాయికి చేరుకోవడానికి ఇది దోహదం చేస్తుందని నమ్ముతున్నా” అన్నారు నటుడు సురేశ్ కొండేటి.

నిర్మాతల్ని రక్షించడమే సినిమా లక్ష్యం కాదు!


శ్రీను వైట్ల

పసందైన వినోదంతో పాటుగా అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత ‘విశ్వం’తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 11న రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు శ్రీను వైట్ల.

సినిమాల నుంచి ఇన్నేళ్ల విరామానికి కారణమేంటి?

“నేను సినిమాలు తెరకెక్కించే తీరును.. వాటిలోని వినోదాన్ని ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. కాకపోతే థీమ్‌లు రిపీట్ అవుతున్నాయని వాళ్లు ఫీలవుతున్నారు. అందుకే కాస్త విరామం తీసుకుని దీనిపై పని చేశా. ఈతరం ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్లుగా సరికొత్త థీమ్ సిద్ధం చేసి.. దానికి నాదైన వినోదాన్ని అనుసంధానం చేసి సినిమా చేయాలని నిర్ణయించుకున్నా. కాకపోతే ఇదంత తేలికైన విషయం కాదు. అందుకే కాస్త ఆలస్యమైనా అన్ని జాగ్రత్తలు తీసుకునే ‘విశ్వం’ను పట్టాలెక్కించా”.

ఈ ‘విశ్వం’ ప్రయాణం ఎలా మొదలైంది? ఈ సినిమా ఎలా ఉంటుంది?

“గోపీచంద్‌తో సినిమా చేయాలని ఎప్పట్నుంచో అనుకుంటున్నా. తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశా. సమాజంలో ఉన్న ఓ సమస్యను ఆధారం చేసుకుని ఈ కథను తీర్చిదిద్దాం. దీన్నొక లైన్‌గా చెప్పాలంటే విశ్వం అనే పాత్ర చేసే భావోద్వేగ భరిత ప్రయాణంగా ఉంటుంది”.

‘అమర్ అక్బర్ ఆంటోని’ పరాజయంపై మీరేమంటారు?

“ఓ గందరగోళ పరిస్థితిలో తీసుకున్న నిర్ణయమది. ఆ సినిమా ద్వారా నిర్మాతలకు లాభాలొచ్చాయి. కానీ, ఈ చిత్ర ఫలిత ప్రభావం నాపై పడింది. కేవలం నిర్మాతల్ని రక్షించడం మాత్రమే సినిమా కాదు.. ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని కథ విషయంలో రాజీ పడకుండా మూవీ చేయాలని అర్థమైంది”.

మాస్ ‘హరుడు’


వెంకట్

వెంకట్ హీరోగా రాజ్ తాళ్లూరి తెరకెక్కిస్తున్న చిత్రం ‘హరుడు’. హెబ్బా పటేల్ కథానాయిక. సలోని కీలక పాత్ర పోషిస్తోంది. ప్రవీణ్ రెడ్డి నిర్మాత. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ఈ చిత్ర గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో వెంకట్ మాట్లాడుతూ.. “ఇది అన్ని రకాల వాణిజ్య హంగులతో మాస్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంద”న్నారు.

కాలంతో ముడిపడిన ప్రయాణం


అమృత చౌదరి, సాయి రోనక్

సాయి రోనక్, అమృత చౌదరి జంటగా కల్యాణ్ చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం ‘రివైండ్’. సురేశ్, అభిషేక్ విశ్వకర్మ, నాగి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 18న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. “కాల ప్రయాణంతో ముడిపడి ఉన్న ప్రేమకథతో సైన్స్ ఫిక్షన్ జానర్ చిత్రంగా దీన్ని రూపొందించాం” అన్నారు దర్శక నిర్మాత కల్యాణ్ చక్రవర్తి. ఈ కార్యక్రమంలో అమృత, తుషార పాలా తదితరులు పాల్గొన్నారు.

దేవుడు రాసిన స్క్రిప్ట్



శ్రద్ధా దాస్

శ్రద్ధా దాస్, అజయ్, మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్న చిత్రం ‘త్రికాల’. స్క్రిప్ట్ ఆఫ్ గాడ్.. అన్నది ఉపశీర్షిక. రాధికా శ్రీనివాస్ నిర్మాత. ఈ చిత్ర టైటిల్ పోస్టర్‌ను నిర్మాత దిల్‌రాజు విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు మాట్లాడుతూ.. “కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారం చేసుకుని ఫాంటసీ హారర్ థ్రిల్లర్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నాం” అన్నారు.

అమ్మలగన్నమ్మ.. అపురూపమమ్మ

శ్రీచక్ర ప్రతిష్ఠాపన చేసిన ఆదిశంకరాచార్యులు

ఈనాడు, అమరావతి – న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి గొప్ప చరిత్ర ఉంది. విజయవాడ అనేది విజయ వాటిక నుంచి వచ్చిన పేరు. ఇది విజయస్థలం. బ్రహ్మాండ పురాణంలోనూ ఈ ప్రదేశానికి ఇంద్రకీలాద్రి, కనకాచల అనే రెండు పేర్లున్నట్టు చరిత్రకారులు పేర్కొంటున్నారు. దుర్గమాసురుడు అనే రాక్షసుడిని శ్రీదుర్గ సంహరించిన ప్రదేశం, పాశుపతాస్త్రం కోసం శివుడిని ప్రసన్నం చేసుకునేందుకు అర్జునుడు తపస్సు చేసిన ప్రాంతం ఇదే. బ్రహ్మపురాణంలోని ఉత్తరఖండంలోనూ రుద్ర, నారద సంవాదంలో ఇంద్రకీలాద్రి దుర్గాదేవి మహత్యం, కొండపై ఉన్న దుర్గా కుండం విశిష్టతల గురించి వివరాలు ఉన్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన తర్వాత ఇంద్రాది దేవతల కోరికపై ఇంద్రకీలాద్రి మీద స్వయంభువుగా అమ్మవారు కొలువైనట్టు పురాణాలు చెబుతున్నాయి. జగద్గురువు ఆదిశంకరాచార్యులు అమ్మవారిని దర్శించుకుని శ్రీచక్ర ప్రతిష్ఠాపన చేశారు. అమ్మవారి ఆలయం అత్యంత పురాతనమైనదిగా కొన్ని శాసనాలు చెబుతున్నాయి.

అత్యంత పురాతన శాసనాల్లోనూ ఆనవాళ్లు


10వ శతాబ్దానికి చెందిన పశ్చిమ చాళుక్యరాజు త్రిభువనమల్ల ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ ఆలయంలోని కొన్ని నిర్మాణాలు జరిగినట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. 12వ శతాబ్దంలో విష్ణువర్థన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విష్ణుకుండిన వంశానికి చెందిన రాజా మాధవవర్మ విజయవాడను 440-460 మధ్య పరిపాలించిన సమయంలో ఆయన ధర్మనిరతికి మెచ్చి దుర్గమ్మ కనకవర్షం కురిపించినట్టు ఒక కథనం ఉంది. అప్పటినుంచే కనకదుర్గమ్మగా పేరొచ్చినట్లు చెబుతారు. తూర్పు చాళుక్యదేశ మహామండలేశ్వర పల్లకేత భూపాలుని శాసనంలో విజయవాడ రాజు మాధవవర్మ గురించి, అమ్మవారి అనుగ్రహాన్ని పొందిన విషయం లిఖించినట్లు చరిత్రకారులు పేర్కొంటున్నారు.

చాళుక్యుల పాలనలో అభివృద్ధి..

దుర్గమ్మ ఆలయాన్ని చాళుక్యులు అభివృద్ధి చేసి, ఉపాలయాలను నిర్మించిన చారిత్రక ఆధారాలు ఉన్నాయి. బెజవాడను పాలించిన వేంగి రాజులు అమ్మవారి ఆలయ పూజలు, నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. 1528 నాటి సింగభూతి శాసనంలో అంతరాలయం, రాగమండపం, భోగమండపం కట్టించినట్లు, రాయల శాసనంలోనూ దుర్గమ్మ ఆలయం ముందు అంతరాలయం కట్టించినట్లు ఉన్నాయి. 1589నాటి శాసనంలో అక్షతల తిరుమలభట్టు ఆలయానికి మెట్లు కట్టించినట్లు వివరాలు ఉన్నాయి.





1992


1970


1960


1900


ఇంద్రకీలాద్రిపై దేదీప్యమానంగా వెలుగొందుతున్న కనకదుర్గమ్మ ఆలయం


1999


2004


2009


ప్రస్తుతం రాజగోపురంతో..

ఘాట్‌రోడ్డు ఒకప్పుడు కాలిబాట..

దుర్గగుడి ఘాట్‌రోడ్డు ఒకప్పుడు కాలిబాటగా ఉండేది. తర్వాత క్రమంలో దానిని రహదారిగా మార్చారు. ఆరంభంలో కనకదుర్గానగర్‌లోని అమ్మవారి పాతమెట్లు ఒక్కటే ఆలయానికి ఉండేవి. భక్తులు కొండపైకి మెట్ల ద్వారానే వెళ్లేవారు. కొండపైన భవానీదీక్ష మండపం, పక్కనే చీకటి కోనేరు ఉండేవి.

గోపురానికి బంగారు తాపడం..

2000 ఏడాదిలో ప్రధాన ఆలయ గోపురానికి బంగారు తాపడం చేయాలనే ప్రణాళిక రూపొందించారు. 2003లో కేవలం పావు భాగం గోపురం మాత్రమే బంగారు తాపడం చేసి, ఆలయం ఎదుట బంగారు ధ్వజస్తంభ ప్రతిష్ఠ చేశారు. మళ్లీ 2004లో కృష్ణా పుష్కరాల తర్వాత నుంచి గోపురానికి బంగారు తాపడం పనులు ఆరంభించారు. 2008 ఏడాది చివరికి ప్రస్తుతం ఉన్న బంగారు గోపురం సిద్ధమైంది. ప్రస్తుతం ప్రధాన ఆలయం మొత్తాన్ని స్వర్ణమయం చేయాలని.. దాతల నుంచి బంగారం సేకరిస్తున్నారు.

శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి

ప్రాతఃస్మరామి లలితావదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తికశోభినాశం
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశం॥

త్రిపురాత్రయంలో ఈమె రెండో దేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపంతో, సకల లోకాతీత కోమలత్వంతో తల్లి ప్రకాశిస్తుంది. సకల సృష్టి, స్థితి, సంహారకారిణి. శ్రీవిద్యా స్వరూపిణి. ఉపాసకులకు ముఖ్య ఆరాధ్య దేవత. కుడివైపున లక్ష్మీదేవి, ఎడమవైపున సరస్వతీదేవి వింజామరలు వీస్తుండగా, చెరకుగడ, విల్లు, పాశాంకుశాలు ధరించిన దివ్య స్వరూపంతో తల్లి భక్తులను అనుగ్రహిస్తుంది. ఈమెను ఉపాసించడం ద్వారా సకల ఐశ్వర్యప్రాప్తి కలుగుతుందని, దారిద్ర్య దుఃఖ వినాశనం జరుగుతుందని భక్తుల నమ్మిక. ఈమెకు కుంకుమార్చన ప్రీతి. తనను కొలిచే ముత్తయిదువులకు మాంగల్యభాగ్యాన్ని వరంగా అనుగ్రహిస్తుంది. ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమః అనే మంత్రాన్ని వీలైనన్ని సార్లు జపించి, శ్రీచక్రానికి కుంకుమార్చన చేయాలి. పులిహోర అమ్మవారికి నివేదన చేయాలి. సువాసినులను సకల ఉపచారాలతో అర్చించి, భోజనం పెట్టాలి.

నేటి అలంకారం



రాజగోపురం వచ్చాకే కళ..

దుర్గగుడికి ఎదురుగా రాజగోపురం నిర్మించేందుకు 1985లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రణాళికలు రూపొందించారు. ఆగమ శాస్త్రం ప్రకారం.. భక్తులు తూర్పు వైపునుంచి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారి దర్శనం చేసుకోవాలని రాజగోపురం నిర్మాణానికి ఎన్టీఆర్ శంకుస్థాపన చేశారు. కానీ.. ఆ తర్వాత పనులు ముందుకు కదల్లేదు. 2009 జనవరిలో ఘాట్‌రోడ్డులో భవానీదీక్షల విరమణ సమయంలో జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది భక్తులు చనిపోయిన తర్వాత.. మళ్లీ రాజగోపురం, మహామండపం నిర్మాణానికి కదలిక వచ్చింది. ఘాట్‌రోడ్డుకు ప్రత్యామ్నాయంగా కొండపైకి వచ్చేందుకు మరో దారి అవసరమని గుర్తించి.. పనులు ఆరంభించారు.

చంద్రబాబుతో ప్రారంభోత్సవం...

ఈ పనులు 2015 వరకూ జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో ప్రారంభించారు. ఆ సమయంలోనే కొండ దిగువన శివాలయం ముందు వైపు కనకదుర్గానగర్‌లో ఇరుకుగా ఉందని.. అక్కడున్న ప్రైవేటు నివాసాలకు పరిహారం చెల్లించి.. స్థలం సేకరించారు. భక్తులు దిగి వెళ్లేందుకు కనకదుర్గానగర్‌లో విశాలమైన రాచమార్గం ఏర్పడింది. ప్రస్తుతం ఆ స్థలంలోనే ప్రసాదం పోటు, అన్నదాన భవన నిర్మాణాలు జరుగుతున్నాయి.